నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 14 అక్టోబర్ 2023 : పేజీలు 11

## భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్.పి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** జిల్లాలోని పట్టణంలో దసరా ఉత్సవాల నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ ప్రొద్దుటూరు అదనపు ఎస్.పి ప్రేర్ణా కుమార్‌తో కలిసి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. అమ్మవారిశాల, చెన్నకేశవ స్వామి ఆలయం, రాజరాజేశ్వరి ఆలయం, కొర్రపాడు రోడ్డు లోని జమ్మి చెట్టు, ఎగ్జిబిషన్ నిర్వహించే ప్రాంతాలను సందర్శించి సమీక్షా సమావేశం నిర్వహించి పోలీస్ అధికారులకు బందోబస్తు ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్.పి ప్రేర్ణా కుమార్ కు జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ట్రాఫిక్ కు అవాంతరం లేకుండా చూడాలని ఆదేశించారు. నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలన్నారు. ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు నిర్మూలనకు కఠిన చర్యలు

### -కలెక్టర్ గిరీష పిఎస్, ఎస్పీ కృష్ణా రావు



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** మాదకద్రవ్యాల నిర్మూలనలో వైద్య మరియు విద్యా శాఖల అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ కృష్ణారావుతో కలిసి అటవీ శాఖ, విద్య, వైద్య తదితర అధికారులతో జిల్లాస్థాయి నార్కోటిక్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పీలేరులో మాదకద్రవ్యాల వాడకం ఉన్నట్లు తెలుస్తోందని, దానిని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు. కఠిన చర్యలు లేకుంటే దీనిని అరికట్టడం సాధ్యం కాదని జిల్లా ఎస్పీకి సూచించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నిరోధకానికి వైద్య శాఖ చేపట్టిన కార్యక్రమాల మీద ఒక పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేసి చూపించాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల వాడకానికి వ్యసనపరులైన వారు ముందుగా వైద్యుల దగ్గరికి వస్తారని, వారికి తగిన సమాచారం ఉంటుందని అటువంటి సమాచారాన్ని రికార్డు చేసి చూపించాలని ఆదేశించారు. అలాగే.. జిల్లాలో వాడుతున్న

మిగతా 2లో

## స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం

### -జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్



**పుల్లంపేట, మేజర్ న్యూస్:** దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం చూపేందుకు మండల స్థాయి జగనన్నకు చెబుదాం -స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ తెలిపారు. శుక్రవారం పుల్లంపేట మండల కాంప్లెక్స్ లోని తాసిల్దారు కార్యాలయ ఆవరణలో "జగనన్నకు చెబుదాం" మండల స్థాయి స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జాయింట్ కలెక్టర్ పర్మాన్ అహ్మద్ ఖాన్, ఆర్డీఓ రామకృష్ణారెడ్డిలు ప్రజల నుంచి స్పందన అర్జీలు స్వీకరించారు. రైల్వేకోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ స్టేట్ డైరక్టర్ ఎం.శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట మండల కేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ మరియు ప్రభుత్వ విప్ లకు కృష్ణం పల్లి ఎంపీపీ స్కూల్ విద్యార్థులు పూలు చల్లుతూ... కోలాట నృత్యంతో ఘనంగా స్వాగతం పలికారు. బాల్య వివాహాలను నివారించాలనే అంశంపై చేసిన నృత్యం ఆకట్టుకుంది. కొత్తపల్లె ఉన్నత పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో ఆ పాఠశాల విద్యార్థులు చెట్ల పెంపకం, వాటి ప్రాముఖ్యతపై చేసిన నృత్యాలు చెట్లను కాపాడాల్సిన ఆవశ్యకతను చాటి చెప్పాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎన్నడూ లేని విధంగా జిల్లా యంత్రాంగం మొత్తం మండల కేంద్రానికి రావడం జరిగింది. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో జగనన్నకు చెబుదాం స్పందనను నిర్వహిస్తున్నా కూడా గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి.. జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి మంచి స్పందన వస్తోంది. ఇక్కడ అందిన సంక్షేమ పథకాల అర్జీలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నాం. ఏదైనా కొన్ని సాంకేతిక కారణాలతో అధికారులు సత్వరంగా పరిష్కరించలేని జిల్లా స్థాయి కానీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుంది. లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా పథకాలు అమలు చేయడం జరుగుతున్నది. గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ది అందిస్తోంది. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ కొరముట్ల

మిగతా 2లో

## ప్రజల చెంతకే వైద్యం

### - ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**రామాపురం, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల చెంతకే వైద్యం అందుతోందని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. రామాపురం మండలం సూర్యనారాయణపురంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి పేదవాడు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను సీఎం వైయస్ జగన్ తీసుకువచ్చారన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి ప్రజల ఆరోగ్య సముస్యలను తెలుసుకోవడంతోపాటు వాటిని పరిష్కరించే గొప్ప బాధ్యుతను సీఎం జగన్ తీసుకున్నారన్నారు. అన్ని గ్రామ,వార్డు సచివాలయాల పరిధిలో వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి ఆయా గృహాలలో ఆరోగ్యసేవలు గురించి ఆరాతీసి ఆరోగ్య సమస్యలున్న వారిని గుర్తించి వారిని మెడికల్ క్యాంపులుకు తీసుకుని వచ్చి వైద్య సేవలు అందించడం జరుగు

మిగతా 2లో

## అక్రమ కేసులలో జైల్లో పెట్టడం వైసిపి చేస్తున్న పెద్ద తప్పు

### -బాబు ఆరోగ్య విషయాలను జైలు అధికారులు ఎలా వెల్లడిస్తారు

### - ఎమ్మెల్సీ బీటెక్ రవి

**పులివెందుల రూరల్ మేజర్ న్యూస్:** జైల్లో ఉన్న చంద్రబాబు ఆరోగ్య విషయాలను వైద్యులు వెల్లడించాలే కానీ అలాకాకుండా జైలు అధికారులు ఏ విధంగా వెల్లడిస్తారని. పులివెందుల టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రింగ్‌రోడ్‌లో చంద్రబాబు ఆరోగ్యంపై ఆందోళన

మిగతా 2లో



## చంద్రబాబు పవన్ కళ్యాణ్‌లను విమర్శించే హక్కు సీఎంకు లేదు

### -బత్యాల, జనసేన నేతలు ధ్వజం



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నీతి నిజాయితీ కలిగి ఏ స్వార్ధము లేకుండా రాజకీయాలు చేస్తూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు సాగుతున్న జనసేన నాయకులు అధినేత పవన్ కళ్యాణ్ లను విమర్శించే హక్కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎంత మాత్రం లేదని మాజి ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు , జనసేన రాష్ట్ర కార్యదర్శి ముకరం చాంద్ లు, పార్లమెంట్ కార్యదర్శి రామా శ్రీనివాసులు దుయ్యపట్టారు.లి శుక్రవారం నాడు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బత్యాల, జనసేన నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా బత్యాల మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ధ్వజమెత్తారు.లితాడేపల్లిలో చంద్రబాబుకు నివాసం లేదని విమర్శలు చేయడం సరికాదన్నారు. నీలాగా తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్షల

మిగతా 2లో

## స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** పులివెందుల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ను కడప జిల్లా ఎస్.ఈ.బి అడిషనల్ ఎస్.పి కే.ప్రవీణ్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సి.ఐ రామాంజనేయులు ను అడిగి పలు రికార్థులు, సీజ్ చేసిన ప్రాపర్టీ, పలు దస్త్రాలు తనిఖీ చేశారు. తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఎస్.ఐ కళ్యాణ్ కుమార్, సిబ్బంది ని అడిగి సమస్యలను తెలుసుకున్నారు. వచ్చే దసరా, దీపావళి పండుగల సీజన్ కావున ముమ్మరంగా తనిఖీలు నిర్వహించాలను, ఇతర రాష్ట్రాల మద్యం, మన రాష్ట్రంలోకి ప్రవేశించకుండా వాహన తనిఖీలు చేయాలని, ఇతర రాష్ట్రాల మద్యం సరఫరా మీద, నాటుసారా తయారీ మీద నిఘా ఉంచాలని సూచించారు. ఈ క్రమంలో లోకల్ పోలీస్ వారి సపోర్ట్ కూడా ఉపయోగించుకోవాలి అని సూచించారు. మంచి క్వాలిటీ కేసులు నమోదు చేసిన, నిఘా సమాచారం సేకరించిన వారికి అవార్డులతో రివార్డులతో సత్కరిస్తామని తెలియచేశారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అన్నారు శుక్రవారం ఈ వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు అనంతరం నియోజవర్గం లోని మైలవరం మండలం చిన్న కొమ్మర్ల గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి ఇంటిని జల్లెడ పడుతూ ప్రజల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి, ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమానికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మైలవరం మండలం చిన్నకోమేర్ల గ్రామం స్కూల్ లో పాల్గొని స్వయంగా పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవానికి ఉచిత వైద్యం అందించాలని ఉద్దేశంతో జగనన్న సురక్ష కింద ఉచిత వైద్యం అందిస్తున్నామని దీని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు అంతేకాకుండా ప్రతి పేదవానికి ఈ వైద్యం అందించేందుకు సీఎం జగనన్న ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సర్పంచులు,ఉప సర్పంచ్లు, ఎంపీపీలు, అధికారులు,నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని గ్రాడ్యుటీ అమలు చేయాలి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్:** ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని గ్రాడ్యుటీ అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పులివెందుల పట్టణంలోని సిఐటియు అంగన్వాడి కార్యకర్తలకు మాస్ క్లాసెస్ నిర్వహించడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలకు ఫేస్ యాప్ రద్దుచేయాలి,ఐసిడిఎస్ కి డబ్బుల కేటాయింపు పెంచాలి,అంగన్వాడీ విద్యను బలోపేతం చెయ్యాలి.పిల్లలకి యూనిఫామ్,అమ్మఒడి అమలు చెయ్యాలి,గర్భిణీ,బాలింతలకు ఇస్తున్న రేషన్ క్వాలిటీ,క్వాంటీటిని పెంచాలి,సెంటర్ నిర్వహణకు ప్రతీ నెల ఒక గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి.అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలి.గ్రాట్యూటీ అమలు చెయ్యాలి.మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి,సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి పులివెందుల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సలీమా,పద్మ,సుధా,నాగవేణి, కృష్ణవేణి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన మస్తాన్ వలి

**మైదుకూరు మేజర్ న్యూస్:** మైదుకూరు నియోజకవర్గ వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి అభినందనలు తెలపడం జరిగింది.ఈ సందర్భంగా తాము నిర్వహిస్తున్న సమాజ హిత సేవా మరియు సామాజిక కార్యక్రమాలను సర్కిల్ ఇన్స్పెక్టర్ గారి కి వివరించడం తో ప్రత్యేకంగా అభినందించి, పోలీస్ శాఖ తరపున పూర్తి సహకారము అందిస్తామని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఇమ్మడిశెట్టి సతీష్ బాబు, కిన్నెర ప్రసన్నకుమార్, నాగార్జున, నాగేశ్వర్ రెడ్డి, దేవిశెట్టి సుబ్రహ్మణ్యం, వెంకట శివ, ఇల్లూరి రామమోహన్ రెడ్డి, రామాంజనేయరెడ్డి, వాగ్దాడం శివశంకర్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల చెంతకే వైద్యం

**(మొదటి పేజీ తరువాయి)** తోందన్నారు వైద్య శిబిరాలులో 14 రకాల వైద్యసేవలు అందిస్తారని,105 రకాల మందులను ఉచితంగా అందిస్తారన్నారు. చికిత్సలు,శస్త్ర చికిత్సలు అసరమైనవారిని గుర్తించి వారికి ఆరోగ్యశ్రీ రిఫరల్ ఆస్పత్రులలో వైద్యసేవలు అందిస్తారన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మానసపుత్రిక అయిన ఆరోగ్యశ్రీతో లక్షలాది మంది పునర్జన్మ పొందారన్నారు. మాజీ ఎంపిపి గడికోట జనార్దన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి, సర్పంచ్ రఘురామయ్య, ఎంపిటిసి రేఖం నారాయణ, ఉప సర్పంచ్ శివ, సర్పంచులు ముంగర సుబ్బయ్య, వెంకట సుబ్బారెడ్డి,శివయ్య, నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి,రామాంజులు, ఆయూబ్,ఎంపిటిసి మౌలా,యువజన విభాగవు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, తిమ్మారెడ్డి, శంకర్ నాయక్,జయా నాయక్, బంకు సుబ్బయ్య పాల్గొన్నారు.

## విమర్శించే హక్కు సీఎంకు లేదు

**(మొదటి పేజీ తరువాయి)** కోట్లు దోచుకుని లోటస్ పాండ్, తాడేపల్లి, హైదరాబాదు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ప్యాలసులు కట్టుకోవడం చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ లకు తెలియదని తెలిపారు. అవినీతి అక్రమ ప్రజల సొమ్ముతో కట్టిన నీ ప్యాలసుల్లో ప్రస్తుతం జంతువులు, పక్షులు, గబ్బిలాలు తిరుగుతున్నాయని అది గుర్తుపెట్టుకోవాలని తెలిపారు.లిలిఅదేవిధంగా పేదల కోసం స్వర్గయ ఎన్టీ రామారావు ప్రవేశపెట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్ర ఆదాయం 2900 కోట్లు ఉండేదని చెప్పారు. తిరుమల అభివృద్ధికి రామారావు శంకుస్థాపన చేస్తే ఈరోజు టిటిడి ఆదాయం 20వేల కోట్ల రూపాయలు ఉందని గుర్తు చేశారు. రామారావు ప్రారంభించిన అన్నదాన సత్రంలో ఈరోజు లక్షల మంది ఆకలి దప్పులు తీర్చుకుంటున్నారని తెలిపారు. జనసేన నాయకులు ముకరం చాంద్, రామా శ్రీనివాసులు మాట్లాడుతూ దమ్ముంటే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి కానీ వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమని భావించి మా నాయకుడు పవన్ కళ్యాణ్ పై లేనిపోని ఆరోపణ చేస్తే జన సైనికులు వీర మహిళలు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తగిన బుద్ధి చెబుతారని తెలిపారు.లిసర్పంచి కంటే ఎక్కువ వార్డు సభ్యుడు కంటే తక్కువగా సీఎం స్థాయిలో ఉండి మా నాయకులపై విమర్శలు చేయడం తగదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చుకుని అధికారంలోకి వచ్చిన అతి కొద్ది రోజుల్లోనే ప్రజావేదికను కూల్చడం అన్నా క్యాంటీన్ ను ఎన్టీఆర్ సుజల స్రవంతి మంచినీటి కేంద్రాలను మూసివేసి ప్రజల కడుపు కొట్టినప్పుడే మీ పతనానికి నాంది పలికిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరును జూదరహిత తీర్చిదిద్దడమే లక్ష్యం : ఎమ్మెల్యే రాచమల్లు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** ప్రొద్దుటూరు ను జూద రహిత తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యచరణ రూపొందించామని, ఇందుకు పట్టణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు, పోలీసులు సహకరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా పేద, మధ్య తరగతి ప్రజలను పట్టి పీడిస్తున్న మట్కా, గుట్కా, జూదం, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలు ఇక మీదట ప్రొద్దుటూరు పట్టణంలో లేకుండా చేస్తానని తెలిపారు. తనపై తన కౌన్సిలర్ లపై వ్యాప్తంగా అనేక రకాల జూదం వుందని అది ఇప్పుడు కాదు ఎప్పటి నుంచో వుందని, నా అనుచరులే చేస్తున్నారని ప్రతిపక్షాలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దీనిని అంతమొందించి తన నిజాయితీ నిరూపించుకుంటానని స్పష్టం చేశారు. ఈ విషయమై ప్రొద్దుటూరు కు సంబంధించిన ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులతో కలిసి త్వరలో జిల్లా ఎస్పీని కలిసి తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తానని పేర్కొన్నారు. స్థానికంగా ర్యాలీలు, అనేక రకాల ప్రదర్శనలు చేస్తానని వివరించారు. తాను ఏ ఒక్క అసాంఘిక కార్యక్రమాల నిర్వాహకుని కోసం ఇకపై పోలీసులను సంప్రదించనని వివరించారు.

## వైసిపి చేస్తున్న పెద్ద తప్పు

**(మొదటి పేజీ తరువాయి)** కార్యక్రమం చేయడం జరిగింది ఈ సందర్భంగా పులివెందుల టిడిపి ఇన్చార్జ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి బంధువు వైఎస్ భాస్కర్ రెడ్డి హత్య ఆరోపణంలో జైల్లో ఉండాల్సిన వ్యక్తి కార్పొరేట్ హాస్పిటల్ లోనూ మరియు ఇంట్లోనే ఉంటూ బెయిల్ పొడిగిస్తూ ఉన్నారని ప్రజల మనిషి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి రూపకల్ప నా అయినా నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులలో జైల్లో పెట్టడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పెద్ద తప్పు అని బీటెక్ రవి పేర్కొన్నారు అంతేకాకుండా జైల్లో చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిలపై ఆంధ్ర రాష్ట్ర ప్రజలే కాకుండా దేశ ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తుంటే ఆయనకు సరైన వైద్యం అందించక ఒక ఫోను హెల్త్ బుల్ టెన్ జైలు అధికారులతో ప్రజలకు వివరించడం ఏమిటని ఆయన ఆరోగ్య సమస్య ఉందని తెలిసినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు బీటెక్ని పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు కు వారి ఫ్యామిలీ డాక్టర్ ఉన్నారు కనుక ఆయన ఆరోగ్య సమస్యలపై వారి ఫ్యామిలీ డాక్టర్ తో చూపిస్తే మాకు కూడా నమ్మకం ఉంటుందని అలా కాకుండా ఇష్టం వచ్చినట్లుగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి అయిన వ్యక్తి మరియు వయసును దృష్టిలో ఉంచుకొని ఏదైనా కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించాల్సింది పోయి అన్నారు ఒకరేమో హైడ్రేస్ చేసిన వల్ల అలా ఉన్నారని దగ్గర చెప్తే మరొకరికి మాత్రం చర్మవ్యాలతో బాధపడుతున్నారు అంటూ మరొకరు చెబుతున్నారు ఏర్పాటు చేసిన వారు ఒకరిలో ఒకరు లేకుండా రకరకాలుగా చంద్రబాబు ఆరోగ్యం పై భిన్న విభేదాలు తొలగిస్తుంటే ఆయన ఆరోగ్యం పై మాకు ఆందోళనగా ఉందని వారు తెలిపారు అంతేకాకుండా చంద్రబాబుకు ఇచ్చే మందులలో స్టెరాయిడ్ కలిపి ఇస్తున్నారని ఇప్పటికే పలు ఆరోపణలు వస్తున్నాయని దృష్టిలో ఉంచుకొని చంద్రబాబు నాయుడుకు మంచి కార్పొరేట్ హాస్పిటల్ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పులివెందుల పట్టణ అధ్యక్షులు అన్నారెడ్డి ప్రసాదరెడ్డి తెదేపా నాయకులు నల్లగారి భాస్కర్ రెడ్డి మాభాష విశ్వనాథరెడ్డి ఖాసీం అమర్ యాదవ్ తదితర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు నిర్మూలనకు కఠిన చర్యలు

**(మొదటి పేజీ తరువాయి)** మాదకద్రవ్యాలు ఏవి, అవి ఎక్కడ అమ్ముతున్నారో తనిఖీ చేసి తెలుసుకోవాలని జిల్లా డ్రగ్స్ అధికారిని ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ తదితర కళాశాలలో తప్పనిసరిగా మాదకద్రవ్యాల నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేయాలని, వాటి పనితీరును ప్రతి నెల పర్యవేక్షించాలని జిల్లా విద్యాశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని కోణాలలో చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ కు వివరించారు. పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, అటవీ శాఖ, వైద్య, విద్య, ఏపీఎస్ఆర్టీసీ తదితర అన్ని శాఖల సమన్వయంతోనే మాదకద్రగాల నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. రాజంపేట మదనపల్లి మరియు రాయచోటి డివిజన్లో వారీగా పోలీసు శాఖ వారు తీసుకుంటున్న చర్యల గురించి కలెక్టర్ కు వివరించారు. మదకద్రగాల వినియోగం నిర్మూలన కోసం 14500, 7382296118 టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ కు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డిఓ రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, విద్యా మరియు వైద్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలకు సత్వర పరిష్కారం

**(మొదటి పేజీ తరువాయి)** శ్రీనివాసులు మాట్లాడుతూ... మండల స్థాయి జగనన్నకు చెబుదాం ఒక అద్భుతమైన కార్యక్రమం. పేదల గురించి నిరంతరం ఆలోచించే ముఖ్యమంత్రి... స్థానిక సమస్యల సత్వర పరిష్కారానికి మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఇందులో ప్రతి పథకం అర్హులకు అందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వ శాఖల్లో టెక్నికల్ గా ఏదైనా కారణంతో ఆగిపోయిన అంశాలను పరిశీలించి వాటికి తగిన పరిష్కారం సూచించడానికి మండల స్థాయి జగనన్న కార్యక్రమం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముద్ద వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ... గతంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే వారి పనులే జరిగేవి. నేడు పార్టీలకు అతీతంగా నిరుపేద ఎవరైనా ఏ సమస్యతో వచ్చిన వెంటనే స్పందనలో పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజల పట్ల ముఖ్యమంత్రి కి ఉన్న ఆప్యాయతకు ప్రేమకు ఇదొక నిదర్శనం అని పేర్కొన్నారు.అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్, జేసి ఫర్మాన్ అహ్మద్ ఖాన్, రాజంపేట ఆర్డిఓ రామకృష్ణా రెడ్డిలు అర్జీలు స్వీకరించి... పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల జిల్లా అధికారులకు ఎండార్స్ చేసి సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జే. కృష్ణారెడ్డి, తహసిల్దార్ నరసింహకుమార్, ఎంపిడిఓ రఘురాం, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను హత్యచేసిన భర్తకు జీవిత ఖైదు..

## -మదనపల్లి ఏడిజే సంచలన తీర్పు...



**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**భార్యను హత్య చేసిన భర్తకు జీవిత ఖైదు విధిస్తూ శుక్రవారం మదనపల్లె ఏడీజే అబ్రహాం సంచలన తీర్పునిచ్చారు. ఇందుకు సంబందించి రామసముద్రం పోలీసుల కథనం మేరకు వివరాలు.. రామసముద్రం మండలం, దిగువ బొంపల్లెకు చెందిన రెడ్డమ్మకు పదేళ్ల కిందట మదనపల్లె మండలం బొమ్మన చెరువు పంచాయతీ, టేకుల పాలెంకు చెందిన విశ్వనాథతో వివాహమైంది. ఈ క్రమంలో దంపతులు మదనపల్లెలో నివాసముంటూ కూలి పనులతో జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో విశ్వనాథ కొద్ది రోజులుగా తన భార్యపై అనుమానం పెంచుకొని వేధిస్తుండడంతో దంపతుల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఇదిలా వుండగా భార్యను హత్య చేయాలని విశ్వనాథ్ పథకం ప్రకారం 2015 డిసెంబరు15వ తేదీన భార్యను గొంతు నులిమి హత్య చేసి, అనంతరం రామసముద్రం మండలంలోని మర్రికుంటచెరువులో పడేశాడు. కాగా రెడ్డమ్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అయితే చివరికి భర్తే నిందితుడని తేలడంతో అతన్ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇందులో భాగంగా పూర్వాప రాలను పరిశీలించిన మదనపల్లి ఏడిజే అబ్రహాం నిందితుడిపై నేరారోపణ రుజువు కావడంతో జీవిత ఖైదు విధిస్తూ సంచలన తీర్పు చెప్పారు. అలాగే రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు తీర్పులో పేర్కొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా కార్పొరేట్ వైద్యం



**వేముల మేజర్ న్యూస్:** జగనన్న పాలనలో ప్రతి గ్రామం లో పేదవారి గడప వద్దకే వైద్యులు వచ్చి వైద్యం అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కే దక్కుతుంది అని , జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు,వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకటనారాయణ,రాష్ట్ర పిసిబి డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి అన్నారు.శుక్రవారం ఉదయం వేముల మండలం లోని మీది పెంట్ల పరిధిలో ఉన్నటువంటి భూమయ్య గారి పల్లి ఉన్న మీది పెంట్ల సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి అధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమం నువేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకటనారాయణ,రాష్ట్ర పిసిబి డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా వేముల జెడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చల్లా గంగాదేవి వెంకటనారాయణ,రాష్ట్ర పిసిబి డైరెక్టర్ మరక శివ కృష్ణారెడ్డి,ఎంపిడిఓ ఏ విజయ రాఘవ రెడ్డి, లు మాట్లాడుతూ స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను ఇక్కడే నిర్వహించడం ఈ కార్యక్రమం ఉద్దేశం అని, గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని అప్పుడే అక్కడే అందించడం జరుగుతుంది అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో వేముల తహశీల్దార్ వెంకట సుబ్బయ్య,స్పెషల్ ఆఫీసర్ అర్జున్ రావ్,డాక్టర్లు శరణ్య, ఆఫ్రీన్,మాజీ ఎంపీటీసీ ఓబుల్ రెడ్డి శ్రీ రామి రెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి,హరి,సురేష్, మండల సచివాలయం కన్వీనర్ వజ్ర రవీంద్రా రెడ్డి,నాయకులు కార్యకర్తలు అధికారులు ఉన్నారు.

# రోడ్లను పరిశీలించిన చైర్మన్

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :**నగర పరిధిలోని జగనన్న రోడ్లను పరిసిలించిన మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ యుద్ధ ప్రాతిపదికన రోడ్లను పూర్తి చేయాలని మున్సిపల్ ఏఈ ని ఆదేశించారు. లబ్ధిదారులు ఇంటి నిర్మలకు కావలసిన సామాగ్రిని తెచ్చుకోటకు చాలా కష్టంగా ఉందని,ఇంటిని పూర్తి చేయటంలో ఆలస్యం అవుతుందని వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని పూర్తి చేయాలని,ప్రమాదాలు జరుగక ముందే మేలుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఆలీ, జయచంద్ర రెడ్డి, మున్సిపల్ ఏఈ లు పాల్గొన్నారు.



# చంద్రబాబు నాయుడు ను ప్రజాక్షేత్రం నుండి దూరం చేసేందుకే కుట్ర



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను ప్రజాక్షేత్రం నుండి దూరం చేసేందుకే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుట్ర పడుతున్నారని టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి అన్నారు శుక్రవారం జమ్మలమడుగు పాత బస్టాండ్ దగ్గర జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామి రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయడు ను ప్రజా క్షేత్రం నుండి దూరం చేసేందుకే జగన్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని, చంద్రబాబు ను తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలన్నారు.ప్రజా నాయకుడు చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి 35 రోజులుగా జైలుకే పరిమితం చేసిన జగన్ రెడ్డి అక్కడ కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఇబ్బందులు పాలు చేయడం అనేది దుర్మార్గపు చర్య అని 40 సంవత్సరాలకు పైగా రాజకీయ జీవితం 14 సంవత్సరాలుగా సీఎంగా, 15 సంవత్సరాలు ప్రతిపక్షనేతగా పనిచేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్టు చేయడమే కాకుండా ఒక నాయకునికి కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బంది పెడతారా?అలాగే స్కిన్ ఎలర్జీ కారణంగా చంద్రబాబు ఎక్కువసేపు వేడి వాతావరణం తట్టుకోలేరు. ఈ కార్యక్రమంల మాజీ ఎమ్మెల్సీ శివ నాథ్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చంద్రబాబుపై కక్షతోనే అక్రమ అరెస్టు



**బద్వేల్ రూరల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతున్నారని,జైలులో చంద్రబాబు గారికి సరైన వైద్య సదుపాయాలు అందించాలని బద్వేలు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ డిమాండ్ చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్న ఈ సమయంలో బద్వేలు రాజకీయం గురించి మాట్లాడడానికి చింతిస్తూ బద్వేలు తెదేపా అసెంబ్లీ టికెట్ ఎవరికో ఖరారైనట్లుగా జరుగుచున్న ప్రచారం గురించి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ని మరియు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుని వ్యక్తి గతంగా కలిసి చర్చించడం జరిగిందని డాక్టర్ రాజశేఖర్ తెలిపారు. చంద్రబాబు బయటికి వచ్చిన తరువాతే టికెట్ ఖరారు చేస్తారని వారు తెలియజేసినట్లు తెలిపారు. గోపవరం మండలం తెదేపా నాయకులతో భూవివాదం వల్ల డాక్టర్ రాజశేఖర్ ను ప్రక్కన పెడుతున్నట్లు మీడియాలో రావడం గురించి డాక్టర్ రాజశేఖర్ వివరణ ఇస్తూ అలాంటిదేమీ లేదని గోపవరం తెదేపా నాయకులు కూడా తనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. పార్టీ చేస్తున్న సర్వేల్లో తన పేరు సూచించాలని కార్యకర్తలకు విన్నవిస్తున్నాను.విజయమ్మ దగ్గర కూడా పార్టీ నాయకులు నాకు మద్దతు తెలపాలని కోరారు చంద్రబాబు బయటకు వచ్చిన తర్వాత వారితో మాట్లాడిన తర్వాతే మీడియా ముందుకు వస్తానని తెలియజేశారు.చంద్రబాబుకి సంఘీభావంగా పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించి ప్రజలపై భారాలు ఆపాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ బారాలను ప్రజలపై పడకుండా వివిధ రకాల ట్రూ ఆప్ చార్జీల పేరుతో విద్యుత్ చార్జీల పెంపును ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ తెలిపారు. శుక్రవారం నాడు సిపిఎం మైలవరం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కొండయ్య అధ్యక్షతన మైలవరం లోని నాలుగు రోడ్ల కూడలి నందు నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం విద్యుత్ శాఖ కార్యాలయ అధికారులకు ఇంటి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరనాల శివ నారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని విస్మరించి మాటతప్పిన జగన్మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఇంటికి సాగనంపే రోజులు దగ్గరపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పల్లా. లక్ష్మీనారాయణ సంజీవ రాయుడు ఓబులేసు శేషయ్య ప్రసాదు నవీను గోపాల్,యు.లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆయుష్మాన్ భారత్ సద్వినియోగం చేసుకోవాలి

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి అని బీజేపీ జిల్లా అధ్యక్షులు వంగల శశి భూషణ్ రెడ్డి తెలిపారు .లింగాల లో కిమ్స్ సవేరా వారు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో ఆయన మాట్లాడుతూ దేశంలోని ప్రతి ఒక్క పౌరుడు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అనుభవించాలనే లక్ష్యం తోనే ప్రధాని ఆయుస్మాన్ భారత్ ను ప్రవేశ పెట్టారని తెలిపారు.ఈ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పుడు 5లక్షల రూపాయలు కేంద్రప్రభుత్వం ఇస్తుందని చెప్పారు. దేశ ప్రజల సంక్షేమాన్ని దృష్టి లో ఉంచుకుని అనేక పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు. భారత దేశాన్ని విశ్వగురువు గా నిలబెట్టేలా మోడీ కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు తేరా మహేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు బత్త ల పవన్ కుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, మోర్చా జిల్లా అప్ యక్షులు శ్రీరాములు ,విష్ణు, వలి ,రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్వేర్ ఉద్యోగికి తీవ్రగాయాలు

**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:**
రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ తీవ్రంగా గాయపడిన ఘటన శుక్రవారం వేకువజామున నిమ్మనపల్లి మండలంలో జరిగింది. పోలీసులు కథనం.. మదనపల్లి బి.కే పల్లి, వైఎస్ఆర్ కాలనీలో వుండే నాగేశ్వర్ రావు కొడుకు జగపతిబాబు (30) అయ్యప్పమాల ధరించడానికి నిమ్మనపల్లికి బైకులో వెళుతుండగా.. ఎగువమాచిరెడ్డిగారిపల్లి వద్ద బైకు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న మరో బైకును ఢీకొన్నాడు. వెంటనే 108లో జిల్లా ఆస్పత్రికి తరలించారు

# పొట్లదుర్తి లో జగనన్న ఆరోగ్య సురక్ష

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** మండలంలోని పొట్లదుర్తీ గ్రామ సచివాలయ పరిధిలో జరిగిన జగన్ ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పేదవాడి కి ఉన్నతమైన వైద్యం అందాలనే ముఖ్య ఉద్దేశంతో నవంబర్ 15 వరకు జరగనున్న జగనన్న సురక్ష కార్యక్రమాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ ఏ నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పెద్ద నరసింహులు ఎంపీటీసీ సభ్యులు రమణారెడ్డి, శివ ప్రతాప్ రెడ్డి, ఎస్ రహంతుల్లయ్య వైద్యాధికారులు సాయిచరిత నాగార్జున జోత్స్న ,పద్మావతి స్పెషలిస్ట్ డాక్టర్లు షర్మిల, దీపక్ ,ఇతర గ్రామ అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు ప్రజలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జనసైనికుడు సల్మాన్ ఖాన్ సేవలు అభినందనీయం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జనసైనికులు సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం హర్షణీయమని జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ రాందాస్ చౌదరి చితాబునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని చిత్తూరు బస్టాండ్,వాల్మీకి సర్కిల్ నందు జనసేన పార్టీ రాయలసీమ కో-కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి శిష్యుడు సల్మాన్ ఖాన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకి ఉచితంగా కూర గాయల పంపిణి చేశారు.ఈ సందర్భంగా రాందాస్ చౌదరి మాట్లాడుతూ తనకు సోదర సమానుడైన సల్మాన్ ఖాన్ వ్యక్తిగత కారణాల రీత్యా విదేశాల్లో ఉంటున్నాడని,ప్రతి సంవత్సరం తన సంపాదనలో కొంతభాగం పేద ప్రజలకి ఇవ్వడం,మా అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగిస్తూ ఆయన బాటలో నడవడం చాలా సంతోషదాయక మన్నారు.అతనికి కృతజ్ఞతలు తెలియజేస్తు అతని కుటుంబానికి అల్లా,వెంకటేశ్వర స్వామి,జీసస్ ఆశీస్సులు ఎల్ల వేలలా ఉండాలని ఆకాంక్షించారు.జగన్మోహన్ రెడ్డి అవినీతి ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో జనసేన టీడీపీ పార్టీల కలయికతో సంయుక్తంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, అడపా సురేంద్ర,టౌన్ ప్రెసిడెంట్ నాయని జగదీష్,రూరల్ మండలం అధ్యక్షులు గ్రానైట్ బాబు,రెడ్డెమ్మ,కుమార్, లవన్న, జనార్దన్, నవాజ్,పవన్,నారాయణ స్వామి, ఆది నారాయణ,నవీన్,బాలాజీ,చైతు,అనిల్,రంజిత్,రామాపురం పవన్,అఖిల్,సత్య,జశ్వంత్ జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు వీరమహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శనివారం
14 అక్టోబర్ 2023

# వైకాపా ప్రభుత్వం లో ప్రతి గడప కు సంక్షేమ పథకాల వెల్లువ

## వైయస్.మనోహర్ రెడ్డిని ఘనస్వాగతంతో పలికిన వార్డు ప్రజలు



**పులివెందుల మేజర్‌న్యూస్ :**పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకు మునిసిపల్ ఇంఛార్జి వైఎస్ మనోహర్ రెడ్డి ఆధ్వర్యం లో పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని శ్రీ రామ టెంపుల్ సచివాలయం పరిధిలోని శ్రీరామ టెంపుల్ , హెూరేబు చర్చి, నగరి గుట్ట తదితర ప్రాంతాల లో గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో ముందుగాపులివెందుల మున్సిపాలిటీ పరిధిలో నగరి గుట్టకు సంబంధించిన వైఎస్‌ఆర్సిపి లీడర్లు కార్యకర్తలు అందరూ ఘన స్వాగతం పలికి వైయస్ మనో రెడ్డికి పూలజల్లు కురిపించి వార్డు మహిళ లందరూ పూల బొక్కే లను అందించి దుశలవాల సత్కరించి ఘన స్వాగతం గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరంఈ సచివాలయాల ప్రాంతాలలోని వీదుల్లోని ప్రతి ఇంటి గడప కు వెళ్లి ప్రతి ఒక్కరి కుటుంబానికి జగనన్న ప్రభుత్వం లోజరిగిన మంచిని వైఎస్ మనోహర్ రెడ్డి ప్రజలకు తెలియచేశారు,అలాగే భవిష్యత్తు లో జరగబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి మరియు అవినాష్ రెడ్డికి మద్దతు గా నిలవాలని ప్రజలకు తెలియ చేశారు,కార్యక్రమం లో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను అధికారుల ద్వారా పరిష్కరించడం జరిగింది,కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, కమిషనర్ నరసింహ రెడ్డి ,మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గోటూరు చిన్నప్ప,సివిల్ సప్లైస్ డైరెక్టర్ హాల్ గంగాధర్ రెడ్డి ,వైస్ చైర్మన్ హఫీజ్,ఓతూరు రసూల్, కౌన్సిలర్ లక్ష్మి ప్రసన్న, కోడి రమణ, పార్నపల్లికిషోర్,సిద్దయ్య,డానియల్ , ఖాదర్, రవి, రజియా, గుల్జార్, జే సి ఎస్ కన్వీనర్ చంద్ర మౌళి,కో ఆప్షన్ చంద్రమౌళి వైఎస్సార్సీపీ నాయ కులు వీరా రెడ్డి,పద్మ నాభ రెడ్డి,సున్నం బట్టి గంగి రెడ్డి,రవి,కృష్ణ,రాజేష్ నాయుడు,నూర్ బాషా పక్రుద్దీన్ మెకానిక్ శేఖర్,చలపతి, శ్రీరాములు, నాయుడు,సంపత్,నగరిగుట్ట నాగరాజు,గంగ రాజు,ఓబులేసు వైఎస్సార్సీపీ యూత్ మహి, యొహన్ ,భార్గవ్,భాష,విష్ణు,హర్ష,మహేష్ వైఎస్ ఆర్సీపీ నాయకులు,శానిటేషన్ అధికారి మురళి టౌన్ ప్లానింగ్ అధికారి అజయ్, ఎ యస్ ఐ. మిడుతురు చంద్రశేఖర్ , కార్యకర్తలు,అభిమానులు, మాజీ కౌన్సిలర్ లు,బూత్ కమిటీ వారు,సచివాలయ కన్వీనర్ లు,గృహ సారధులు, మెప్మా సిబ్బంది ,సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సిబిఎస్ఇ విద్యా విధానం గొప్ప వరం



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో సీబీఎస్ఈ విద్యా విధానం పేద విద్యార్థుల గొప్ప వరం అని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంగ్లీష్ స్పోకెన్ స్కిల్స్ పెంపొందించుటకు టోల్ పరీక్ష విధానం ప్రవేశపెట్టి విద్యార్థుల్లో మంచి మార్పు తెస్తుందని ఆయన అన్నారు. పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులకు 1000 ప్రభుత్వ పాఠశాలలో సిబిఎస్ఈ విద్యా విధానం ప్రవేశపెట్టారని దీంతో విద్యార్థులు మంచి నైపుణ్యంతో కలిగిన విద్యను నేర్చుకుంటున్నారని ఆయన అన్నారు. దీనిపైన తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని ఆయన తెలియజేశారు. ఫార్మేట్ పరీక్షల ఫలితాలు గురించి ప్రజలకు తెలియజేశారు. బడి నుంచి ఇంటికి వచ్చిన పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి తల్లిదండ్రులు చదివించాలన్నారు దీంతో వారు ఉజ్వల భవిష్యత్తును అధిరోహిస్తారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రాజ్ కుమార్, అధ్యాపకులు, నాగయ్య నిత్య పూజయ్య ,సుధాకర్, సుజాతమ్మ, శ్రీ కల, జమ్రుద్వేగం , విజయ కుమారి, విజయ,శ్రీనివాసులు, మురళి నాయక్, భారతి, పిడి సోమశేఖర్ నాయక్ , ప్రసాద్,రాజేశ్వరి అరుణకుమారి , సుమియా ఆసిఫా భాను సుధీర్ కుమార్ రసూల్ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

# బాయ్స్ గేమ్స్‌లో ప్రతిభను కనబరిచిన విద్యార్థులు



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరు జిల్లా ఉన్నత పాటశాల నందు బాయ్స్ గేమ్స్ నందు చాల ప్రతిభ చూపించారు .అండర్ 17 జంప్ రోప్ నేషనల్ మీట్ నందు 3 విద్యార్థులు ఎంపికయ్యారు, సూపర్ సెవెన్ క్రికెట్ నేషనల్ మీట్ నందు 1 విద్యార్థి ఎంపికయ్యారు, సూపర్ సెవెన్ క్రికెట్ స్టేట్ మీట్ నందు 3 విద్యార్థులు, అండర్-17 అటియ పటియ స్టేట్ మీట్ నందు 12 మంది విద్యార్థులు 3వ స్థానం, అండర్ 17 టార్గెట్ బాల్ స్టేట్ మీట్ నందు 5 మంది విద్యార్థులు, అండర్ 17 షూటింగ్ బాల్ స్టేట్ మీట్ నందు 6 మంది విద్యార్థులు, అండర్ 17 జంప్ రోప్ నందు 5 మంది విద్యార్థులు, అండర్ 14 జంప్ రోప్ నందు 2 విద్యార్థులు , అండర్ 12 జంప్ రోప్ 5 విద్యార్థులు, అండర్ 19 రగ్బీ స్టేట్ మీట్ గేమ్ నందు 2 విద్యార్థులు, 17 ఏళ్లలోపుహ్యాండ్‌బాల్‌స్టేట్‌మీట్ నందు 2 విద్యార్థులు,టెన్నిస్ బాల్ క్రికెట్ నందు 2 విద్యార్థులు, అండర్ 19 యోగా స్టేట్ మీట్ 5 విద్యార్థులు, అండర్ 19 ఎస్ జి ఎఫ్ స్విమ్మింగ్ 4 విద్యార్థులు, అండర్ 19 ఎస్ జి ఎఫ్ నెట్‌బాల్ స్టేట్ మీట్ నందు 2 విద్యార్థులు, అండర్ 17 సూపర్ సెవెన్ క్రికెట్ స్టేట్ మీట్ నందు 3 విద్యార్థులు, నియోజకవ స్థాయిలో అండర్ 14,17 యోగా షటిల్, అండర్ 14 17 బాల్ బ్యాడ్మింటన్, అండర్ 14 ,17 ఖో - ఖో, అండర్ 14 ,17 త్రో బాల్, అండర్ 14 ,17 కబడ్డీ అథ్లెటిక్ నందు చాలా ప్రతిభ చూపించారు.

# ఎట్టకేలకు వడ్డేపల్లికు దారి ఏర్పాటు



**రామాపురం మేజర్‌న్యూస్ :** మండలంలోని హసనాపురం పంచాయతీ వడ్డేపల్లికు వెళ్లే దారి ఇరుకుగా ఉండడంతో జెసిబి సహాయంతో రోడ్డు ఇరువైపులా రాళ్లు ఉండడంతో వాటిని శుక్రవారం హస్నాపురం పంచాయతీకి చెందిన క్లాస్ 1 కాంట్రాక్టర్ పపిరెడ్డి మహేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజారెడ్డి ఉప సర్పంచ్ నాగార్జున పొట్టి రెడ్డి రమేష్ రెడ్డి ల సహకారంతో గ్రామస్తులు రోడ్డు ఇరువైపులా ఉన్న రాళ్లను తొలగించి రోడ్డు వెడల్పు చేశారు. బుధవారం ఆ గ్రామంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం అనే కార్యక్రమం చేపట్టారు దారి ఇబ్బం దులను ఎమ్మెల్యే దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లగా ఆయన వెంటనే స్పంది ంచి శ్రీకాంత్‌రెడ్డినాయకులకుగ్రామస్తులకుమరమ్మత్తులు చేపించాలని సూచించారురోడ్డుఇరువైపులాఉన్నరాళ్లను జెసిబితో తొలగించి రోడ్డును వెడ ల్పు చేశారుదాదాపుకిలోమీటర్‌మేరరోడ్డువేయించడంతోగ్రామస్తులకు ఊర్లోకి వెళ్లేందుకుసులభతరమైంది దారి ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు వారి నిఅభినందించారుత్వరలోనేసిమెంట్‌రోడ్డువేయనున్నట్లుఆయన తెలిపారు.

# నాటుసారా ప్రభావిత ప్రాంతాలు తనిఖీ

## ఎస్.ఈ.బి అడిషనల్ ఎస్.పి ప్రవీణ్ కుమార్



**పులివెందుల మేజర్ న్యూస్ :** కడప జిల్లా ఎస్.ఈ.బి అడిషనల్ ఎస్.పి ప్రవీణ్ కుమార్ పులివెందుల స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ పరిధిలో ఉన్న నాటుసారా ప్రభావిత గ్రామాలు సందర్శించారు. అందులో భాగంగా లింగాల మండలంలోని అంబకపల్లి గ్రామాన్ని, పులివెందుల పట్టణంలో ఉన్న నగరిగుట్ట ప్రాంతాన్ని సందర్శించి నాటుసారా కేసులలో నేరాలు చేసిన వ్యక్తులను వారి ఇళ్లకు వెళ్లి కౌన్సిలింగ్ నిర్వహించారు. నాటుసారా తయారీ, కేసులు, కుటుంబ పరిస్థితులు ఇలా పలు విషయాలు వారితో ప్రస్తావించారు. నాటుసారా తయారీ, అమ్మకం, రవాణా వంటి నేరాలకు పదే పదే నిర్వహించిన ఎడల వారి మీద పి.డి చట్టాన్ని సైతం ప్రయోగిస్తామని హెచ్చరించారు. కేసులలో ఇరుక్కుని కుటుంబాన్ని గుల్ల చేసుకోవద్దని సూచించారు. **చెక్ పోస్ట్ సందర్శన :** పులివెందుల మండలం పరిధిలో ఉన్న కనుమపల్లి పోలీస్ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పని చేసేసిబ్బందికి పలు సూచనలు చేశారు. వాహనాలు ప్రతి ఒక్కటీ క్షుణ్ణంగా తనిఖీ చేసే విధంగా ఉండాలని, పండుగ సీజన్ ఉంది కాబట్టి అప్రమత్తంగా ఉండాలని నిఘాను ఉంచి పని చేయాలని సూచించారు. తరుచుగా కనుమపల్లి పోలీస్ చెక్ పోస్ట్ ను సందర్శిస్తూ ఉండాలని పులివెందుల సి.ఐ రామాంజనేయులుకు సూచించారు. ఈ కార్యక్రమంలో సి.ఐ రామాంజనేయులు, ఎస్.ఐ కళ్యాణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

# యోగా సెలెక్షన్ స్పోర్ట్స్‌కు లక్కిరెడ్డిపల్లి విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** జిల్లా స్పోర్ట్స్ అకాడమీ స్టేడియంలో జరిగిన యోగా సెలెక్షన్లో లక్కిరెడ్డిపల్లి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. జగదీశ్వర్ రాజు, వెంకటేష్, జస్వంత్ లు అండర్ 14 విభాగంలో ఎంపికైనట్లు ఆయన తెలిపారు.వీరి ఎంపిక పట్ల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ల తో పాటు వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాత, యోగ ఇన్స్ట్రక్టర్ ఆంజనేయులు నాయక్ ఉపాధ్యాయులు రెడ్డన్న సుబ్బారెడ్డి హర్షం వ్యక్తం చేశారు

# బాల్య వివాహాలను అరికట్టాలి

## - మెప్మా అధికారి గంగులయ్య



బాల్య వివాహాలను అరికట్టాలంటే ప్రతిజ్ఞ చేయిస్తున్న గంగులయ్య

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ బాల్య వివాహ పై మహిళలు అరికట్టేందుకు శ్రద్ధ శుభాలని మెప్మా గంగులయ్య అన్నారు శుక్రవారంజమ్మలమడుగు మున్సిపాలిటీ మెప్మా ఆధ్వర్యంలో ఈడిగ పేట, మహాత్మ గాంధీ సమాఖ్య సమావేశం నిర్వహించడం జరిగింది .మెప్మా అధికారి గంగులయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ కమీషనర్ ఆదేశాలమేరకు బాల్యవివాహాలను అరికట్టాలంటే స్వయం సహాయక సంఘసభ్యులకు అవగాహన చాలా అవసరం కనుక ప్రతి సంఘ సమావేశంలో ఒక్క అజెండా పాయింట్ పెట్టుకుని బాల్యవివాహాల వల్ల బాలికలకు జరిగే ఆరోగ్య సమస్యలను చట్టాలను మాట్లాడాలని తెలియ చేశారు. అలాగే ఈడిగ పేట ఎస్ ఎల్ ఎఫ్ మహాత్మ గాంధీ వివాహాలను అవగాహనా కల్పిస్తున్న మెప్మా అధికారి గంగులయ్య మాట్లాడుతూ చట్టాలను వ్యతిరేకించి చేసిన పెళ్లికూతురు అమ్మ నాన్నలకు, పెళ్ళికొడుకు అమ్మ నాన్నలకు, పురోహితునికి, బంధుమిత్రులు అందరికీ రెండు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుంది. సంఘసభ్యులుఅందరితో బాల్య వివా హాలు అరికట్టాలి అని ప్రతిజ్ఞ చేపించడం జరిగినది అలాగే పోలీసు డిపార్ట్మెంట్ వారి సహకారం 1098తో సెక్షన్ల గురించి ఈ కార్యక్రమానికి మెప్మా కమ్యూనిటీఆర్గనైజర్స్ఉషారాణి రాసులమ్మ సచివాల యం మహిళా పోలీస్ రేణుక మరియు అంగన్వాడీ టీచర్ భారతిఆర్పీలు ప్రశాంతి, జయప్రద, కుమారి సంఘ స్వయంసహాయకలీడర్స్, ఓబీలు హాజరు అయ్యారు.

# పదోన్నతపై వెళుతున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్ :** ఏపీ మోడల్ స్కూల్ లో సైన్స్ మరియు సోషల్ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న మురళి నాయక్ ఆసిఫాబానులు పదోన్నతి పై సంబేపల్లి నంద్యాల వెళుతున్న సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కోమటిరెడ్డి శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కృషి చేసిన మురళి నాయక్, ఆసిఫా భాను ప్రమోషన్ పై వెళుతున్నన్నారని ఆయన అన్నారు. ఎక్కడున్నా విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# పేదల ఆరోగ్య పరిరక్షణకు జగనన్న సురక్ష

## – ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి – మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్



ఐసిడిఎస్ ఏర్పాటుచేసిన స్టాల్‌ను పరిశీలిస్తున్న అధికారులు

**దువ్వూరు,మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు రక్షగా నిలుస్తోందని దువ్వూరు ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేష్ నందన్ తెలిపారు. మండలంలోని కొర్లకుంట మండల కేంద్రమైన దువ్వూరు గ్రా మ సచివాలయం 2లో సర్పంచ్ దండు చెన్నరాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా ఎంపిపి కానాల జయ చంద్రారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ఎంపీడీవో అన్నపురెడ్డి జగదీశ్వర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లా డారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచు కొని సచివాలయ సిహెచ్ఓ హారతి, ఎఎన్ఎం వనజ ప్రతి ఇంటికీ వెళ్లి వ్యక్తిగత ఆరోగ్య వివరాలను సేకరించి, ప్రభుత్వ డాక్టర్లతో పరీక్షలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టా త్మకంగా రూపొందించిన జగనన్న ఆరోగ్య సురక్ష ప్రతి పేదవానికి ఆరోగ్య రక్షగా ఉపయోగపడుతుందని వివరిం చారు. గ్రామంలో ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయో గించుకోవాలని వారు సూచించారు. ఆరోగ్య సమస్యలు వారు స్పెషలిస్ట్ డాక్టర్ల చేత పరీక్షలు చేయించుకుని వారి సూచనలప్రకారం మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉండాలని వారు తెలియ జేశారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించే లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని రూపొందించి, ఇంటికి వైద్యులు వెళ్లి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని తగిన సూచ నలు ఇస్తూ వారిఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెరుగైన చికిత్సలు వైద్యం అందిస్తున్నా రని వివరించారు. అలాగేఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహారం స్టాల్ ను అధికారులు తిలకిం చారు.గర్భవతు లకు, బాలింతలకు, పసి పిల్లలకు, రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో అనేక రకాల పౌష్టికాహార పదార్థాలను అందిస్తుందని అధికా రులు తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యులు డాక్టర్ సమీరా, డాక్టర్ వికసిత ,డాక్టర్ రోషిణి, రిమ్స్ నుంచి ప్రత్యేకంగా వచ్చిన డాక్టర్ హర్షిని జనరల్ సర్జన్, డాక్టర్ కాంచనమాల జనరల్ మెడిసిన్, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు చిరాకి మహ బూబ్‌భాష,దువ్వూరు ఎంపీటీసీ సభ్యులు 2 జేస్తాది రఘు డిప్యూటీ తహసిల్దార్ ఆలీ ఖాన్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి,వీఆర్వో ఇరగంరెడ్డి రమ ణారెడ్డి, పంచాయతీసెక్రెటరీప్రసాద్‌రెడ్డి, సచివా లయ సిబ్బంది ,పీ హెచ్ సి సిబ్బంది, అంగన్వాడీ కార్య కర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అధికారికి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

# ఆరోగ్యమే మహాభాగ్యము : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



## – ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజ లు వైద్యం కోసం ఇబ్బందులు లేకుండా ఇంటింటి సర్వే ద్వారా అనారోగ్యంతో వున్న వారిని గుర్తించి, వైద్య శిబిరాలను నిర్వహించి చికిత్స అందించాలని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ప్రవేశపెట్టిన కార్యక్రమమే ఆరోగ్య సురక్ష అని ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీని వాసులు అన్నారు, స్థానిక పట్టణంలో సచివాలయ -1పరిధిలోని వారికి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొన్నటి వరకు ఏదైనా జబ్బు వస్తే మండల కేంద్రానికి వైద్యం చేయించుకునే వారని, నిన్న ఊళ్లోనే విలేజ్ హెల్త్ క్లినిక్స్ ఏర్పాటుచేసి వైద్యం అందించే వారని, నేడు ఇంటింటికి తిరిగి జల్లెడ పట్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారి ఆరోగ్యాన్ని మరింత మెరుగు పరిచడమే జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జగనన్న అధికారంలోకి వచ్చి నప్పటినుండి విద్యా విద్యారంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని ఇందులో భాగంగా జగనన్న ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రపంచంలో ఎవరూ చేయని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం తీసుకొచ్చారని, అందులో భాగంగా వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే చేసారన్నారు. ఇంటింటి సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని సభ్యులందరికీ ఇళ్ల వద్దనే ఏడు రకాల వైద్య పరీక్షలు నిర్వహించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభ మైందన్నారు. ఈ జగనన్న ఆరోగ్యం సురక్ష కార్యక్ర మాన్ని విజయవంతం చేసేందుకు వాలంటీర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సిహెచ్ ఓలు ఇతర సిబ్బంది చురుగ్గా వ్యవహరించాల న్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న ఉచిత చికిత్సలు, అనుబంధ ఆస్పత్రుల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్ర మంలో సర్పంచ్ బుడిగి శివయ్య,ఉపసర్పంచ్ శివ సాయి, వైస్ ఎంపీపీ-2 మంజుల,జెడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ,స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ముజీబ్,స్టేట్‌హౌసింగ్‌కార్పొరేషన్ ప్రశాంతి, జిల్లా కో ఆప్షన్ సభ్యులు అన్వర్ బాషా, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు, శివాలయం చైర్మన్ సుబ్బా రాయుడు, మండల వ్యవసాయ సలహామండలి చైర్మన్ వెంకటరెడ్డి,ఎక్స్ జడ్పీటీసీ రాజేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంగం అధ్యక్షుడు రమేష్,ఎంపీటీసీ లత, మల్లి, రౌఫ్, కరీముల్లా, రాజగోపాల్, మందల పవన్,నాగమణెమ్మ, ఎం పీడీఓ జాశ్వ,వైద్య అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి పెద్దపీట వేసిన సీఎం జగన్

## జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి – అలిరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష

**వేంపల్లె మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తూ, ప్రజారోగ్యానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేశారని వేంపల్లె జడ్పీటీసీ సభ్యుడు ఎమ్.రవికుమార్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం వేంపల్లె మండలం అలిరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్ఆర్ హయాంలో ఆరోగ్యశ్రీ, ఇప్పుడు సిఎం జగన్ నాయకత్వంలో ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజారోగ్య వ్యవస్థకు జీవం పోశారన్నారు. ఎంతో మంది ప్రజలు అనారోగ్యం, సరైన వైద్యం అందక, వైద్య ఖర్చులు భరించలేక పేదరికంలోకి వెళ్లిపోతున్నారని, ఇలాంటి తరుణంలో వైఎస్ఆర్సీపి ప్రభుత్వం ఆరోగ్య రం గాన్నిబలోపేతంచేయడంశుభపరి ణామన్నారు. పేదలందరికి ఆరోగ్య భరోసా కల్పిం చాలనే లక్ష్యంతో సిఎంజగన్,జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని చెప్పారు. గ్రామాల్లోనే ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహించి, స్పెషలిస్ట్ డాక్టర్లతో కావాల్సిన వైద్య సేవలు అందజేయడం ద్వారా పేద ప్రజలకు భరోసా కల్పించినట్లవుతుంద న్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, అడ్మినిస్ట్రేషన్ అధికారి సోమ శేఖర్ రెడ్డి, ఎంపిపి ఎన్. లక్ష్మి గాయిత్రీ, మార్కెట్ కమిటీ డ్కెరెక్టర్ వి.రామ కృష్ణారెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షుడు వి. చంద్ర శేఖర్ రెడ్డి, ఎంపిటిసి ప్రదీప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపిటిసి వెంకట నారాయణ రెడ్డి, సర్పంచ్ నాగరాజు, నాయకులు ధనుంజయ రెడ్డి, స్పెషలిస్ట్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు పంపిణీ చేస్తున్న జడ్పీటీసీ ఎమ్.రవికుమార్ రెడ్డి

# జగనన్న ఆరోగ్య సురక్షలో అందరికీ వైద్యం



**కాశి నాయన మేజర్ న్యూస్ :** ఇటుగుల్లపాడు గ్రామ సచివాలయం" పరిధిలో ఇటుగుళ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణములో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరిగినది.బద్వేల్ నియోజకవర్గ వైయస్సార్సీపినాయకులు "నల్లేరు విశ్వనాథ రెడ్డి"ఈ శిబిరంను సందర్శించి జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల కలిగే ముఖ్య ప్రయో జనాలను ప్రజలకు వివరించటం జరిగినది.ఈ "జగనన్న ఆరోగ్య సురక్ష " కార్యక్రమం ప్రజలందరు సద్వినియోగం చేసుకొవలసిందిగా కోరారు. మండలప్రజా పరిషత్‌అభివృద్ధి అధికారి మైత్రి తహశీల్దార్ మండలాధికా రులు వైద్య సిబ్బ ంది ఇటుకలపాడుసర్పంచ్‌బి .నాగలక్ష్మి , కే .ఆదినారా యణ రెడ్డిఎంపీ టీసీకే నాగార్జున,బివిశేషయ్య,కే.వెంకటసుబ్బారెడ్డి, సిసుబ్బారెడ్డి, బాలయ్య ,కొం డయ్య,చిన్నరమణయ్య మండలఅధికా రులు ఇటుకుల పాడు, అమగం పల్లికి చెందినవైఎస్ఆర్సిపిముఖ్యనాయకులు, కార్యకర్తలు, వైద్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది వాలంటీర్లు సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొనడం జరిగినది.

# జాతీయ స్ఫూర్తిని కలిగించడమే.. మేరా మాటి-మేరా దేశ్




**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరిలో జాతీయ స్ఫూర్తిని కలిగించడమే మేరా మాటి-మేరా దేశ్ లక్ష్యమని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కసిరెడ్డి సంధ్యరాణి పేర్కొన్నారు. శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో మేరా మాటి-మేరా దేశ్ కార్యక్ర మాన్ని నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటువంటి కార్యక్ర మాల ద్వారా దేశ భక్తి పెరుగుతుందని, అమరుల పట్ల గౌరవం పెరుగుతు ందన్నారు. ప్రతి ఒక్కరూ దేశం పట్ల గౌరవం, భక్తి కలిగి ఉండాలని కోరారు. దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు ఈ కార్యక్రమంద్వారాఅవకాశంఏర్పడుతుందన్నారు.అనంతరం విధ్యార్థి వాలం టీర్లు, ప్రోగ్రాం అధికారులు, కోఆర్డినేటర్లతో ఆమె కలిసి ప్రతిజ్ఞ చేశారు. అకాడమిక్ డీన్ రత్న కుమారి, ఫైనాన్స్ అధికారి కోటేశ్వరి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు మధుసూదన్, ప్రోగ్రాం అధికారులు దీప్తి, రమేష్, విశ్వనాథరెడ్డి, రోజర్ బిన్ని, అనూషరాజ్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో ముందస్తు దసరా సంబరాలు




**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీచైతన్య హైస్కూల్ లో ఉపాధ్యాయులు, విద్యార్థులుముందస్తుదసరా పండుగ సంబరాలు జరుపుకున్నారు. శుక్రవారం ఆ పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి ఆధ్వర్యంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే ప్రతి ఒక్కరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. కరస్పాండెంట్ మాట్లాడుతూ పండగలు సాంప్రదాయాలకు ప్రతీక లని, దసరా పండుగను సంతోషంగా జరుపుకుని, దుర్గమ్మ ఆశీస్సులు పొందాలని కోరారు. విధ్యార్థులు అలరించిన వివిధ సాంస్కృతిక నాట్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బి.చైతన్ రెడ్డి, బి.చైతన్యరెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమం



**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** మేరీ మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని మండల పరిషత్ కార్యాలయం ఆధ్వర్యంలో మండలంలో మట్టిని సేకరించారు ఈ సందర్భంగా జడ్పీటిసి ముత్యాల ప్రసాద్ మండల ఉపాధ్యక్షులు సిఎం భాషా సర్పంచులు చిత్త రవి ప్రకాష్ రెడ్డి రమణారెడ్డి జనార్దన్ రెడ్డి గురవయ్య లు మాట్లాడుతూ దేశమంతటా ఇలా సేకరించిన మట్టితో ఢిల్లీలో స్వాతంత్ర సైనిక అమర వీరుల స్తూపం నిర్మించనున్నారని అన్నారు ఆజాది క అమృత్ మహోత్సవంలో భాగంగా మేరీ మట్టి మేర దేశ్ కార్యక్రమంలో భాగంగా కలశంలో మట్టిని సేకరించామన్నారు సెప్టెంబర్ ఒకటి నుండి 30 తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు అక్టోబర్ ఒకటి నుండి 13వ తేదీ వరకు మండల స్థాయిలో అక్టోబర్ 28 వరకు రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు అనంతరం రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో సేకరించిన మట్టితో ఢిల్లీలో చేపట్టనున్న అమృత్ వాటిక వద్దకు చేరుస్తారన్నారు ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ నెంబర్ అల్లా ఎంపీటీసీలు ఇసాక్ గురప్ప హబీబ్ భాషా భూతప్ప ఎంపీడీవో పద్మనాభరావు సెక్రటరీ రాజీవ్ రెడ్డి మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు

# ఉపాధి పనులను తనిఖీ

### డ్వామా పిడి యదు భూషణ్ రెడ్డి

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉపాధి పనులతో చేసిన పండ్ల తోటలను, నర్సరీలను పరిశీలించిన, డ్వామాపథక సంచాలకులు జిల్లా నీటి యాజమాన్య సంస్థ డాక్టర్ యదుభూషణ రెడ్డి.శుక్రవారం దువ్వూరు మండలంలో పర్యటించడం జరిగింది. ఇందులో భాగంగా దువ్వూరు పంచాయతీలోని రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, మరియు వెంకుపల్లె పంచాయతీలోని తైవాన్ జామ పండ్ల తోటల పెంపకం పరిశీలించడమైనది.అలాగేమూడిండ్లపల్లె గ్రామపంచాయతీ నందు మొరింగా నర్సరీ పరిశీలించడం అయినది. ప్రస్తుతం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న పనులను ఈనెల చివరి కల్లా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి యదు భూషణ్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఏపీ డి మైథిలి ,ఏపీఓ డాక్టర్ వసంత కుమార్, ఈసీ పవన్ కుమార్ , మూడిండ్లపల్లె సర్పంచ్ మంచాల రాజగోపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆవుల వెంకటసుబ్బారెడ్డి ,సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జడ్పీ బాలికల పాఠశాలలో సిబ్బంది కొరత

### – హెచ్‌ఎం వి.నారాయణమ్మ – జూనియర్ అసిస్టెంట్ పోస్టు భర్తీ చేయాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి..

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బోధనేతర సిబ్బంది కొరత ఉందని హెచ్‌ఎం వి.నారాయణమ్మ తెలిపారు. గత జూన్ మాసంలో ఇక్కడ పని చేసిన జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ పై వెళారన్నారు. అప్పటి నుంచి బదిలీ సర్టిఫికెట్లు, ఉపాధ్యాయుల జీతభత్యాలు, అడ్మిషన్లు రిజిస్టర్ చేసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ఆమె వివరించారు. పాఠశాలలో దాదాపు 875 మంది విద్యార్థులు, 50 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నారన్నారు. రికార్డు వర్క్ ఇతరత్రా పనులు చేయడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు. ఈ విషయంపై రెండు నెలల క్రితమే జడ్పీ సీఈవో కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారని, జూనియర్ అసిస్టెంట్ పోస్టును వెంటనే భర్తీ చేయాలని జిల్లా ఉన్నతాధికారులకు ఆమె కోరారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**వేంపల్లె మేజర్ న్యూస్:** 33 కేవి తాళ్లపల్లె ఫీడర్ మరమ్మతుల కారణంగా నేడు శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జేఈ కె.శివ తెలిపారు. గిడ్డంగివారిపల్లి, టి వెలమవారిపల్లి, తాళ్లపల్లి పరిసర ప్రాంతాల్లో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. అలాగే పట్టణంలోని గవిమల్లేశ్వరస్వామి ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆయా ప్రాంతాల్లో ఉదయం 7.45 నుంచి 11.45 వరకువిద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు జేఈ ఎస్. చంద్రశేఖర్ తెలిపారు. గండిరోడ్డు,ఇమామ్‌నగర్,బిడాలమిట్ట, శ్రీరామనగర్, పుల్లయ్యతోట, రాజారెడ్డి నగర్‌ప్రాంతాల్లోవిద్యుత్‌సరఫరాలోఅంతరాయంఉంటుందని చెప్పారు. రైతులు, వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఘనంగా మేరీ మిట్టి- మేరా దేశ్ కార్యక్రమం



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మేరీ మిట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా మైదుకూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి సేకరించిన మట్టి ఒక కలశంగా ఏర్పాటుచేసి ఆ కలశాన్ని మండల అభివృద్ధి అధికారిని చేతుల మీదుగా నెహ్రూ యువ కేంద్రం కడప శాఖ వాలంటరీ వాగ్దాడం శివశంకర్ కు అందజేయడం జరిగింది. మైదుకూరు మండలం అభివృద్ధి అధికారి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో నుండి సేకరించి మట్టిని "అమృత కలశం" యాత్ర పేరు మీదగా దేశ రాజధాని ఢిల్లీకి పంపి అక్కడ అమరవీరుల గౌరవార్థం అమృత వాటిక పేరుతో స్థూపాన్ని నిర్మిస్తున్నట్టు, అందులో భాగంగా మన మైదుకూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నుండి సేకరించిన మట్టిని ఈ నిర్మాణంలో వినియోగి స్తున్నట్లు తెలిపారు కాలేజీ విద్యార్థులతో మట్టి అమృత కలశాన్ని మైదుకూరు ప్రధాన పురవీధుల నందు ఉత్సవంగా నిర్వహించి నాలుగు రోడ్ల కూడలి నందు మానవహారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి వెంకటరమణారెడ్డి, మండల విద్యా శాఖ అధికారిని పద్మలత, ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ సిబ్బంది మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, ఎన్సిసి స్కౌట్ మరియు డిగ్రీ కాలేజి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వరి సాగులో రైతులు మెళకువలు పాటించాలి

### – వ్యవసాయశాఖ ఏఓ రాజేంద్ర ప్రసాద్



రైతులు సాగు చేసిన వరి పంటలను పరిశీలిస్తున్న ఏఓ రాజేంద్ర

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** వరిసాగులో రైతులు మెళకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని వ్యవసాయశాఖ మండల అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అలిరెడ్డిపల్లి గ్రామంలో రైతులు సాగు చేసిన వరి పంటలను ఆయన పరిశీలించారు. ఖరీఫ్ లో వేసిన వరి పంటల్లో సుడిదోమ ప్రభావంతో అక్కడక్కడా సుడులుగా ఎండిపోవడాన్ని గుర్తించారు. దీని నివారణకు బుప్రోఫిజిన్, పైమిట్రోనైన్, డైనోటెఫ్యురాన్, ఇతోఫెన్ప్రాక్స్ లలో ఎదో ఒక దాన్ని తగిన మోతాదులో నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. అలాగే రైతులు బిపిటి-5204 రకాన్ని కాకుండా ఎన్డిఎల్ఆర్, ఎమ్టీయు, ఎన్ఎల్ఆర్, హెచ్ఎంటి రకాలను సాగుచేస్తే సుడిదోమను నివారించవచ్చునని వివరించారు.

## ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలు దురదృష్టకరం

### – టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ డిమాండ్



**చెన్నూరు మేజర్‌న్యూస్:** ప్రజలకు మంచి చేయాల్సిన సీఐడీ ఉన్నత అధికారులు ప్రభుత్వంతో కలిసి కక్ష్య సాధింపు చర్యలకు నిరాధారంగా వేదించడం దురదుష్టకరమని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్నూర్ అక్బర్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఐడీ చీఫ్ సంజయ్ 35 రోజుల నుండి స్పష్టమైన ఆధారాలు చూపలేకమాజీముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడును జైల్లో నే మగ్గే విదంగా చేయడం సీఐడీ శాఖకే అవమాన కరమని ఈ విషయాన్ని ప్రజల్లో సీఐడీ పైన విశ్వాసం కోల్పోయిందనిఆవేదనవ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ ను పాకిస్తాన్ తో సహా పలు దేశాల్లో తప్పు అని రోడ్లపైకి వచ్చి ఖండిస్తున్నా ప్రభుత్వానికి కనపడటం లేదా అని ప్రశ్నించారు. చంద్రబాబుకు 73 సంవత్సరాలు ఉన్న అనారోగ్యం సమస్యలు, స్కిన్ సమస్యలతో బాధపడుతూ ఉంటే లేని పోనీ కేసులు నమోదు చేసి కోర్టులలో పిటి వారెంట్స్ అడగడం ఇంకా జైల్లో నే పెట్టి ఆయనప్రాణాలతోచెలగాటంఆడటంకాదా అన్నారు.చంద్రబాబుఆరోగ్యంపైన,భద్రత పైన కుటుంబ సభ్యులకు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు శ్రేణులకుప్రజలు ఆందోళన చెందు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.చిత్తశుద్ధి ఉంటే సీఐడీ చీఫ్ సంజయ్ చంద్రబాబు బాబు అకౌంట్స్ లో 371 కోట్లు ఉన్నట్లు నిరూపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మద్యం,ఇసుక మీద దర్యాప్తు చేయాలని సీఐడీ ఉన్నత అధికారులకు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మైనారిటీ నాయకులు రాజంపేట అబ్దుల్ సలాం, రూపనగుడి హుస్సేన్ పాల్గొన్నారు.

## జీవో నంబర్ 18ను పటిష్టంగా అమలు చేయాలి

### – ఆక్రమణకు గురైన వక్ఫ్ భూములను సంరక్షించాలి



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి సయ్యద్ మెహతాజ్ బేగం విలేకరులతో మాట్లాడుతూ వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి 33 వేల కోట్లు విలువచేసే వక్ఫ్ బోర్డు భూములను వైసీపీ నాయకులు, ఆ నాయకుల అండ దండలతో బ్రోకర్లు రియల్టర్లు ఇష్టానుసారంగాదోచుకున్నారని ఆమె ధ్వజమెత్తారు. రాష్ట్రంలో వక్ఫ్ భూముల ఆక్రమణలు ఆగాలంటే జీవో నెంబర్ 18 ను పటిష్టంగా అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. గత టిడిపి ప్రభుత్వం ఈ జీవోను తీసుకువచ్చిందని, ఇప్పుడు దాని అమలులో ఉదాసీనత కనపడుతోందని ఆమె విచారం వ్యక్తం చేశారు. వక్ఫ్ జిల్లా కమిటీలను వైసీపీ నాయకులతో కార్య కర్తలతో నింపేశారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ ఆస్తులపరిరక్షణకు వక్ఫ్ బోర్డుకు జ్యూడిషియల్ పవర్స్ ఇవ్వాలని. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఐఏఎస్ అధికారిని నియమించాలని ఆమె డిమాండ్ చేశారు.

## అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవు..

### – జిల్లా ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్



**కడప, మేజర్ న్యూస్:** ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ప్రస్తుతం ఉన్న రేట్లతో మాత్రమే బస్సులు నడపాలి, అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తప్పవని.. ప్రయివేటు బస్సు యజమానులకు జిల్లా ఉప రవాణా కమిషనర్ ఈ. మీరా ప్రసాద్ ఆదేశించారు.దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ఉప రవాణా కమిషనర్ (డిటిసి) మీరా ప్రసాద్.. శుక్రవారం స్థానిక రవాణ శాఖ కార్యాలయంలో వైయస్సార్ జిల్లా కాంట్రాక్ట్ క్యారేజీ బస్సుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప రవాణా కమిషనర్ మీరా ప్రసాద్ బస్సు యజమానులతో మాట్లాడుతూ.. దసరా సందర్భంగా ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ప్రస్తుతం ఉన్న రేట్లతో మాత్రమే బస్సులు నడ పాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టికెట్ రేట్లు పెంచకూడదన్నారు.టికెట్‌రేట్లు పెంచినట్లయితే కేసులు బుక్ చేసి జరిమానా విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈసందర్భంగాఎనిమిది ప్రత్యేక తనిఖీ బృందాలు ఏర్పాటు చేసి సిసి బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించవలసిందిగా మోటార్ వాహనాలుతనిఖీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వాహన యజమానులు తమ వాహనాల యొక్క పనులన్నీవాహన పోర్టల్ ద్వారా మాత్రమే జరుపుకోవాలని తెలిపారు. ఓటిఎస్ ఐ/ఈ ప్రగతి పోర్టల్ లోజరుపుకున్నపనులువాహన పోర్టల్‌తో అ నుసంధానంకావడంకారణంగా ఇతర రాష్ట్రా ల కు వెళ్లే వాహనాలకుఇబ్బందులుకలుగుతున్న దృష్ట్యా తప్పనిసరిగాతమవాహనకార్యకలాపాలన్నీ వాహా న పోర్టల్‌మాత్రమేజరుపుకోవాలనిడిటిసి సూచించారు.

# ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అసత్య దూషణలు చేయటమే మీ విధానమా సీఎం జగన్



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** బిజెపి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి పై విమర్శ చేసే స్థాయి మీకు ఉన్నదా సజ్జల రామకృష్ణారెడ్డి రాజంపేటలోని బిజెపి పట్టణ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు జిల్లా ఇన్చార్జి పాతుగుంట రమేష్ నాయుడు మాట్లా డుతూ తనకు తెలియ కుండానే ప్రతిపక్ష నాయకుడి అరెస్ట్ జరిగిందని ముఖ్యమంత్రి వై యస్ జగన్ అంటున్నారంటే రాష్ట్రంలో పాలన ఎటువంటి దయనీయ పరిస్థి తుల్లో ఉన్నదో తెలుస్తోంది.మరి అలాంటప్పుడు,నెపం బిజెపి పైకి నెట్టే టక్కుటమార మాటలెం దుకు?మీకు తెలియకపోతే, మరి సిఐడి కి ఆదేశా లిస్తున్న ఆ అదృశ్య శక్తి ఎవరు?కె సు వాదనకు వందల కోట్ల ప్రజాధనాన్ని దారపోస్తున్న ఆ ఉదార కుభేరుడు ఎవరు?వెకిలి మాటలకు, వికృత చేష్టలకు స్క్రిప్ట్ అందిస్తున్న ఆ అజ్ఞాత రచయిత ఎవరు?కరువు, కరెంటు కొరత మీద సమీక్షలు చేయడం తెలియదు... సాగునీటి, విద్యుత్ నిర్వహణ చేయడం ఎలాగూ రాదు ...సమయానికి ఉద్యోగులకి జీతాలి వ్వడం అసలే గుర్తుండదు... పిల్లలకు పాఠ్య పుస్తకాలు, బాలింతలకు పోష కాహారం, పేదలకు ఇల్లు, ప్రజలకు రహదారులు, బహుజనులకు సబ్ ప్లాన్ నిధులు, యువతకు ఉద్యోగాలులాంటివి ఏవి ఇవ్వడం తెలియనప్పుడు .మీరు ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రానికి ఎందుకు జగన్ గారు . చెప్పింది మద్య పానం నిషేధం అని కానీ ప్రభుత్వాన్ని నడిపేది మద్యం ఆదాయంతో కదా.అబద్దాలు చెప్పడంలో ఆంధ్రా సీఎం జగన్ కు పోటీపడేవాడు ఏడేడు లోకాల్లో ఉండడు. బీజేపీలో సగం మంది టిడిపి వాళ్లే అని నిర్లజ్జగా బొంకిన జగన్, వైఎస్సార్సీపీ లో 80 శాతం కాంగ్రెస్, 20 శాతం టిడిపి వాళ్ళు అనే విషయం మరిస్తే ఎలా?పార్టీ మారని నిఖార్సైనోడు, ఏ ఎండకు ఆ గొడుగు పట్టనోడు, చెట్టు పేరు చెప్పి కాయలుఅమ్మనోడుమీలో ఒక్కడైనా ఉన్నాడా? గురువిందజగన్ కు కాదనే ధైర్యం ఉందా? ఎక్కడో ఎందుకు మీ సొంత జిల్లా కడపలోనే మైదుకూరు, రాజంపేట, రాయచోటి,ఎమ్మెల్యేలు టిడిపి నుండి వచ్చిన వాళ్ళ కాదా? బూతుల ట్రైనింగ్ ఇచ్చి మీ చుట్టూ కవచంలా ఉంచుకున్న వారంతా గతంలో ఆ పార్టీ వారు కాదా? నిబద్ధతకు అర్థం తెలియని అబద్ధాలకోరు ముఖ్యమంత్రి బిజెపి ని విమర్శించ డం అయన దివాళాకోరు తనానికి నిదర్శనం. సజ్జన్ రామకృష్ణారెడ్డి మీరు ఒక ప్రభుత్వ సలహా దారుడుగా ప్రజలు కట్టే పనులు ద్వారా మీకు ప్రభు త్వం జీతం ఇస్తున్నది ప్రభుత్వానికి మంచి సల హాలు ఇవ్వడానికి కానీ మీ స్థాయి మరిచి బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలని విమర్శించే స్థాయి మీకు ఉన్నదా ఒకసారి ఆలోచించండి. వైయస్ జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని రాబోవు రోజుల్లో ప్రజలు మిమ్మల్ని ఇంటికి సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారని ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు పట్టణ కార్యదర్శిపి రమణబీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పి సూర్య చంద్ర బీజేవైఎం పట్టణ అధ్యక్షులు బొజ్జ అభిరామ్ బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ బిజెపి పట్టణం ఉపాధ్యక్షులు మాకం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆరుతడి పంటలు సాగు చేయాలి

### వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎర్రసాని మోహన్ రెడ్డి - సమావేశంలో కేసి కెనాల్ అధికారుల తీరుపై రైతులు మండిపాటు



**చెన్నూరు మేజర్ న్యూస్:** రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎర్రసాని మోహన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ అధికారి శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ జి.ఎన్ భాస్కర్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదు కావడం వలన రైతులు వరికి బదులు ప్రత్యామ్నాయ పంటలైన శనగ,జొన్న, మినుము వంటి ఆరుతడి పంటలపై దృష్టి సారించాలన్నారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటలను వేసుకోని తక్కువఖర్చులతోఎక్కువదిగుబడి పొందాల న్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ కేసీ కెనాల్ అధికారులు తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇన్నిసార్లు సమావేశాలు నిర్వహించిన ఒక్కసారి కూడా సమావేశానికి హాజరుకాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి వస్తే కదా రైతుల ఇబ్బందులు తెలిసేదని నాయకులను ప్రశ్నించారు.రబీ సీజన్ ప్రారంభం అవుతుందని ఇంత వరకు కేసీ కెనాల్ అధికారులు కేసీ కెనాల్ కు నీటి విడుదలపై స్పష్టమైన సమాచారం ఇవ్వ లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు కాలువకు నీరు వచ్చిపంటలు సాగు చేసుకోలేక పోయిన, సాగుచేసి నీరు రాకపోయినా కేసి కెనాల్ అధికారులే బాధ్యత వహించాలన్నారు.ఇంతవరకు అధికారులు స్పష్టత ఇవ్వనందున రైతులు పంటలు సాగు చేయాల వద్దా అనే సందిగ్ధంలో ఉన్నార న్నారు.కేసి కాలువ నుండి ఉపకాలువలకు ఉండే షటర్లు లేకా నీరు వృధాగా పోతుందన్నారు.షటర్లు లేని వాటికి షట్లర్ వేవేయాలనిరైతులు అధికా రులను కోరారు.అలాగే గండికోట నుండి కేసీ కెనాల్ కు సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి మాట్లాడుతూ పంటల మార్పిడితో రైతులకు అధిక దిగుబడితో పాటు తెగుళ్ల బెడద ఉండద న్నారు. ప్రత్నామయ పంటల సాగు,విత్తనాల తదితర వివరాలకై సమీ పంలో ఉన్న రైతు భరోసా కేంద్రాలను సంప్రదించ వలసినదిగా చెప్పారు. యూరియా,డిఏపిరైతుభరోసా కేంద్రాలల్లో ఉన్నదని కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాల న్నారు. ఎరువులకు సంబ ంధించి నటువంటి ఇండెంట్ పెట్టడం జరిగిందన్నారు. రబీలో పంటలు సాగుచేసే రైతులు తప్పకుండా పంట నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# అంగ రంగ వైభవం అమృత కళశ యాత్ర




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు, విద్యార్థులు, ప్రిన్సిపల్ ,అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, కళాశాల ప్రాంగణంలోని వివిధ ప్రదేశాల నుండి సేకరించిన మట్టిని చేత పట్టి పంచ ప్రాణ పతజ్ఞ చేశారు. తదనంతరం అమృత కళశ వాటికను చేత బట్టి బస్టాండు సర్కిల్ నుండి నాలుగు గోడ్ల కూడలి వరకు ప్రభుత్వ బాలికల పాఠశాల మరియు రెవెన్యూ సిబ్బంది తో కలిసి మేర మట్టి మేర దేశ్ నినాదానాలతో నలు వీదుల వినబడే ల నినాదాల మరు మ్రోగాయి. మానవ హారం చేబట్టారు. పటణ ప్రజలలో ప్రతి ఒక్కరి లో మాతృ భూమి ఆవస్యకతను తెలుసుకొని తమ వంతు కర్తవ్యంగా మాతృదేశ రుణాన్ని తీర్చుకోవాలని నినాదించారు. స్వచ్ఛతా హై సేవ మహాత్మా గాంధీ స్ఫూర్తి ద్వారా పరిసరాలను శుభ్రంగా ఉంచాలని కోరారు. దేశం నాకేమిచ్చినది అని కాకుండా దేశానికి మనం ఏమి చేయ గలమో ఆలోచించి, మాతృ భూమి రుణం తీర్చుకోవాలని ప్రిన్సిపాల్ నారాయణ రెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్‌పిఓ డాక్టర్ పివికృష్ణా రెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ అయ్యవారు రెడ్డి, అద్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఎన్ ఎస్ ఎస్ వాలెంటర్లు విద్యార్థిని విద్యార్థులు పాల్గోన్నారు

# శ్రీ లక్ష్మి మాధవ రాయస్వామి నూతన ఛైర్మన్‌గా శీలం అంకాలు గారి బుజ్జి



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ప్రసిద్ధ దేవాలయమైన శ్రీ లక్ష్మి మాధవ రాయ స్వామి దేవస్థానం నూతన ఛైర్మన్‌గా శీలం అంకాలు గారి బుజ్జి (సర్వేయర్ )ఎన్నికైన సందర్భంగా తన ఎన్నికకుసహకారంఅందించిన ఎమ్మెల్యే రఘు రామి రెడ్డినిశాలువాపూలమాలతోసత్కరించిన బుజ్జి ,ప్రముఖవైద్యులుబద్వేలి సుబ్బారాయుడు ,మాజీ ఛైర్మన్‌సుబ్బారాయుడు .పట్టాన అధ్యక్షుడు లింగన్న,వైసీపీపార్లమెంట్‌కార్యదర్శిరాయుడు , వి ఆర్ కళాశాలఛైర్మన్‌శీలంవెంటరాముడుపాల్గొన్నారు.

# ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ కోసమే అమృత కలశ యాత్ర



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్ కోసమే అమృత కలశ యాత్ర ప్రారంభించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిఎస్ నాగేంద్ర తెలిపారు. శుక్రవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛ భారత్ - మేరా భారత్, చెట్లు నాటండి - పర్యావరణాన్ని సంరక్షించండి అను నినాదాలతో కళాశాల నుండి ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. దాదాపు 40 గ్రామాల నుంచి విద్యార్థులు తీసుకువచ్చిన మట్టిని సమకూర్చి అమృత్ కలశాన్ని ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శివలక్ష్మీ లకు అందజేసినట్లు ఎన్ఎస్-ఎస్ అధికారి డాక్టర్ ఓబుల్ రెడ్డి తెలిపారు. అలాగే ఎంపిడిఓ మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ మండలంలో ప్రథమంగా డిగ్రీ కళాశాల విద్యార్థులు అమృత కలశాన్ని తీసుకొని రావడం శుభపరిణామన్నారు. దేశ ఐక్యత, సౌభ్రాతృత్వానికి పెంపోదించుకునేందుకు మంచి అవకాశం అన్నారు. అలాగే పంచప్రాన్ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ, అధ్యాపకులు నాగలక్ష్మిదేవి, శ్రీనివాసులు, రాజారెడ్డి, రాధిక, ప్రసాద్, పిడి తేజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం



**పులివెందుల మేజర్‌న్యూస్ :** జేఎన్టీయూ పులివెందుల ఇంజనీరింగ్ కళాశాల లో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు శుక్రవారం ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. మొదటగా ఉదయం 10 గంటలకు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.వసుంధర మరియు వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సూర్యనారాయణ రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ కళాశాల 2006వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజ శేఖర్‌రెడ్డిచేప్రారంభించబడినది.ఈకళాశాల విద్యార్థులు కళా శాల వనరులను ఉపయోగించుకొని, బాగా చదువుకుని తద్వారా కళాశాలకు తల్లిదండ్రులకు మంచిపేరుతీసుకురావాలనికోరారు.అలాగేవైస్‌ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎం.సూర్య నారాయణ రెడ్డి మొదటి సంవత్సరం విద్యార్థులకు సంబంధించిన ఆర్-23రెగ్యులేషన్‌యొక్కసిలబస్,కళాశాల క్రమశిక్షణ మరియు ఇంజనీరింగ్ విద్యపైఅవగాహనకల్పించారు. ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్మెంట్లకు చెందిన విభాగాధి పతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# జిల్లా ఎస్పీ సిద్దార్థ కౌశిల్‌ని దసరా ఉత్సవాలకు ఆహ్వానం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులో అంగరంగ వైభవంగా అమ్మవారి శాలలోజరగనున్నదసరా ఉత్సవాలు ,దేవి శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలకు కడప జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ సిద్దార్థ కౌశిల్ గారిని ఆహ్వానించిన అర్యవైశ్య సభ అధ్యక్షులు సురిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు యలవలి హరికిషన్,కోశాదికారి ఏ లిసెట్టి వెంకట గురు ప్రసాద్ పాల్గొన్నారు.





## గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలలో డిజిటల్ పద్ధతిలో భోదనా

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**జమ్మలమడుగుకడప జిల్లాలోని గ్రామీణ ప్రాంతలలో ఎంపిక చేయబడిన పది ప్రభుత్వ పాఠశాలలో "ఈ విద్యా లోక" సంస్థ జిల్లా పాఠశాల విద్యా శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మరియు పాఠశాల ల లోని ఇతర ఉపాధ్యాయుల సహకారం తో డిజిటల్ పద్ధతిలో బోధనా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమము ద్వారా గ్రామీణ ప్రాంతం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు తమ తరగతులకు సంబంధించిన పాఠ్య అంశాలతో పాటు ఇతర సామర్థ్యాలను పెంపొందించే అవకాశము కూడా కలుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ఈ విద్యా లోక సంస్థ మరియు "ఆశ్రయ హస్త ట్రస్ట్" లు సంయుక్త భాగస్వామ్యములో ప్రారంభించడం జరిగింది. "ప్రోగ్రెస్సివ్ అలయన్స్ ఫర్ వాలంటరీ ఇనిషియేటివ్" (పవి ఎన్ జి వో) సంస్థ క్షేత్ర స్థాయిలో ఈ కార్యక్రమాన్ని అమలు చేసే భాగస్వామి గా బాధ్యతలు నిర్వహిస్తుంది. కడప జిల్లాలోని జమ్మల మడుగు, పెద్ద ముడియం మరియు ప్రొద్దటూరు మండలాలలో ఈ కార్యాక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమ అమలుకు అవసరమైన కంప్యూటర్, వెబ్ కెమెరా, స్పీకర్లు, స్క్రీన్, ఇంటర్నెట్, విద్యుత్తు అంతరాయం కలిగినపుడు ఉపయోగపడే ఇన్వర్టర్ మొదలగు సామాగ్రిని ఈ విద్యా లోక సంస్థ మరియు ఆశ్రయ హస్త ట్రస్ట్ లు అందిస్తున్నారు. ఈ డిజిటల్ బోధనలో పాల్గొనే వాలంటీర్ టీచర్స్ తెలుగు మాట్లాడ గలిగిన వారు ఉంటారు మరియు వీరు ప్రపంచం లోని వివిధ ప్రాంతాల నుండి ఆన్లైన్ పద్ధతిలో 5వ తరగతి నుండి 8 వ తరగతి వరకు విద్యార్థులకు మాథ్స్, సైన్స్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్ట్స్ లో వారి భోదనలు అందిస్తారు. ఈ కార్యక్రమము 3 సంవత్సరాల పాటు కొనసాగుతుంది. ఈ కార్యాక్రమ అమలు కొరకు కొంత మంది స్థానిక యువతను ఎంపిక చేసుకోవడం జరిగింది. వీరికి కార్యక్రమ అమలు కొరకు అవసరమైన ట్రైనింగ్ ను కూడా నిర్వహించడం జరిగింది. ఇటువంటి కార్యక్రమాలను ఈ విద్యా లోక సంస్థ గత 13 సంవత్సరాలుగా దేశములోని 14 రాష్ట్రాలలో నిర్వహిస్తున్నది.

## రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం

**కురబలకోట,మేజర్ న్యూస్ :** మదనపల్లె పట్టణం సమీపంలోని అంగళ్లు వద్ద గల మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్ కళాశాల)లో శుక్రవారం రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మదనపల్లె ఆర్టిఓ శివలింగయ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరి శ్రేయస్సును కాపాడటానికి రహదారి భద్రత ముఖ్యమని,అందరం రహదారి భద్రత ప్రమాణాలను పాటించడం చాలా ముఖ్యమన్నారు. వాహనాలు నడుపు తున్నప్పుడు లేదా సాధారణంగా పబ్లిక్ రోడ్లను ఉపయోగించినప్పుడు తప్పనిసరిగా అనుసరించాల్సిన సాధారణ నియమాలు చాలా ఉన్నాయని,సంకేతాలను తెలుసుకో వడం మరియు వాటికి శ్రద్ధ వహించడం ప్రతి ఒక్కరి ధర్మమన్నారు. ఇది వాహనం నడుపుతున్న డ్రైవర్‌తోపాటు పాదచారులకు కూడా వర్తిస్తుందన్నారు. నడిచే వారు క్రాసింగ్‌లను ఉపయోగించడం చాలా ముఖ్యం. రాష్ట్రంలోని అన్ని నియమాలు మరియు చట్టాల గురించి తెలుసుకోవడం మరియు వాటికి కట్టుబడి ఉండటం కూడా చాలా అవసరమన్నారు. ప్రతి ఒక్కరు మీ వాహనంతో రోడ్డుపైకి వచ్చే ముందు డ్రైవింగ్ లైసెన్స్ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరి అన్నారు. ఇంటి నుంచి కళాశాలకి,కళాశాల నుంచి ఇంటికి సమయానికి చేరుకోవాలనే ఉద్దేశంతో ఎక్కువ స్పీడ్‌తో వెళ్లేవారు కొందరైతే కాలినడకనే రోడ్లు దాటేస్తుండేవారు,మరి కొందరు. ఎవరు ఎలా వెళ్లినా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తే అందరూ కూడా తమతమ గమ్య స్థానాలకు క్షేమంగా చేరుకోవచ్చునని,లేకపోతే లేనిపోని ప్రమాదాలు తప్పవని అన్నారు.

## రైతు ముంగిటకే సేద్యం సేవలు : ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి

**రామాపురం, మేజర్‌న్యూస్:**రైతు సంక్షేమమే జగన్ ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శుక్రవారం రామాపురం మండలం సూర్యనారాయణపురం రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు.. ఇతరత్రా అన్నీ గ్రామంలోనే అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఇవి సమగ్ర వ్యవసాయ సేవా కేంద్రాలుగా ఉంటాయన్నారు. కియోస్క్ ద్వారా రైతు తనకు కావాల్సిన వాటిని ఆర్డర్ చేస్తే 48 నుంచి గంటల్లో సరఫరా చేస్తారన్నారు. భూసార పరీక్ష చేయించుకునే సౌకర్యం ఉంటుందన్నారు. రైతు భరోసా కేంద్రంలో అంతర్భాగంగా విజ్ఞాన కేంద్రం ఉంటుందన్నారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించి, సాగును లాభసాటిగా చేయడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఇందులో భాగంగా రైతుల సందేహాలను నివృత్తి చేస్తారని,ఆడియో, వీడియోల సాయంతో మెళకువలు నేర్పుతా రన్నారు. సేంద్రీయ ఎరువులైన జీవామృతం, ఘనామృతం, వేపాకు కషాయం వంటి వాటి తయారీలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏ ఎరువు ఎందుకు అవసరమవుతుందో చెబుతారన్నారు. ఆర్‌బీకేలలో అమ్మే ఉత్పాదకాలన్నింటికీ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందన్నారు. ఈ కేంద్రాలలో కొన్న విత్తనం మొలకెత్తకపోయినా, పురుగు మందు పని చేయకపోయినా, రైతులకు పరిహారం ఇవ్వడం జరుగుతుం దన్నారు. పంటల బీమా, ఇంకర్షక్‌లో పంట నమోదు వంటి సేవలు లభిస్తాయన్నారు. పశు సంవర్ధక శాఖ సేవలు సైతం లభిస్తాయన్నారు. పశు ఆరోగ్య సంరక్షణ కార్డు, ప్రాథమిక చికిత్స, ఉచిత పశు వుల బీమా వంటి వివరాలు అందుబాటులో ఉంటాయన్నారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుం దన్నారు. మాజీ ఎంపిపి గడికోట



జనార్దన్ రెడ్డి, జెడ్ పి టి సి మాసన వెంకట రమణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కర్ణపు విశ్వనాథ రెడ్డి, వైస్ ఎంపిపి లు రవిశంకర్ రెడ్డి, సర్పంచ్ రఘురామయ్య, ఎంపిటిసి రేఖం నారాయణ, ఉప సర్పంచ్ శివ, సర్పంచులు ముంగర సుబ్బయ్య, వెంకట సుబ్బారెడ్డి,శివయ్య, నాగభూషన్ రెడ్డి, వెంకట రెడ్డి,రామాంజులు, ఆయూబ్,ఎంపిటిసి మౌలా,యువజన విభాగవు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ సుబ్బయ్య, తిమ్మారెడ్డి, శంకర్ నాయక్,జయా నాయక్, బంకు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీ కుల జన గణనకు శ్రీకారం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా బిసి కుల జన గణన జరగడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మదనపల్లె నియోజకవర్గం నాయకులు,పట్టణ అధ్యక్షులు ఎస్.రెడ్డి సాహెబ్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ 140 కోట్ల జనాభా కలిగిన భారతదేశంలో 1931లో బిసి కుల జనగణన చేశారని,అప్పటి నుండి ఇప్పటి వరకు జనాభాలో 50 శాతం కలిగిన బిసి కుల జన గణన జరగలేదని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే బిసి అభివృద్ధి,కుల గణనపై చిత్తశుద్ధితో ఈ కార్యక్రమానికి ఆమోదం తెలిపింద న్నారు. అంతేకాకుండా దేశంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా నాలుగు రాష్ట్రాలలో అమలుకు తీర్మానం చేశారని,వాటిలో మూడు రాష్ట్రాలలో ముగ్గురు సియంలు,బిసిలు వున్నారని వివరించారు. బిజెపి 10 రాష్ట్రాలలో అధికారంలో ఉంటే కేవలం ఒక్కరు



మాత్రమే బిసి ముఖ్యమంత్రి వున్నారని గుర్తు చేశారు. దేశంలో 70 శాతం మంది బిసి ముఖ్యమంత్రులను కాంగ్రెస్ అందిస్తే బిజెపి కేవలం 10 శాతం మాత్రమే అవకాశం ఇచ్చిందన్నారు. సుదీర్ఘ కాలంగా బిసి కుల జన గణనకు ఒత్తిడి తెస్తున్నా అది కార్యరూపం దాల్చలేదన్నారు. ఎస్.సి,ఎస్.టి జనాభా లెక్కింపు జరుతున్న 139 కులాల బిసిల లెక్కింపు మాత్రం జరగలేదని దీనికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని చెప్పారు. మదనపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీలో చేరిన ఎం.సయ్యద్,ఎస్.సోను,ఎస్.యునుస్ లను పార్టీ కండువాలతో రెడ్డీ సాహెబ్,మదనపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సాధారంగా స్వాగతం పలికి పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ మీనాకుమారి, వై.సురేంద్రరెడ్డి,మహబూబ్ పీర్,మహమ్మద్ రఫి,యల్.చలపతి,డాక్టర్ ఎస్.కె.బాషా,మహమ్మద్ అలీ,పాలేటి,ఆర్.నాగరాజు పాల్గొన్నారు.

సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు

8074010854,9885404140

చిత్తూరు, తిరుపతి జిల్లాలు

7672042522

ఈ నెంబర్లకు సంప్రదించండి

విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు రూరల్. టౌన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522

# జైలు అధికారులు చంద్రబాబు ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** తెదేపా జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఉక్కపోతతో డీహైడ్రేషన్ కు గురైనా, తర్వాత స్కిన్ ఎలర్జీ తో శరీరంపై దద్దుర్లు ఏర్పడినా, చర్మం కందినా చంద్రబాబును తక్షణం ఆసుపత్రికి తీసుకెళ్లి చూపించకుండా, ఆసుపత్రిలో చేర్చకుండా డాక్టర్లను సైతం జైలు కు ఆలస్యంగా పిలిపించి జైలు అధికారులు చంద్రబాబు ప్రాణాలతో చెలగాట మాడుతున్నారని, ఆయనకు ఏమైనా జరిగితే రాష్ట్రంలో దీనికి బాధ్యులైన వారైనా తిరగలేరని, రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని తెదేపా రాష్ట్ర సీనియర్ నేత, ఏపీఎస్‌ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో శుక్రవారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూ తాను 1987లోనే గ్రేడ్ -1 జిల్లా జైలు ముషీరాబాద్ జైలులో డీటెన్యూ (రాజకీయ ఖైదీగా) దాదాపు 50 రోజులు ఉన్నానని 1982 నుంచి కడప సెంట్రల్ జైల్ తో పాటు, పలు జైళ్ళ లో రిమాండ్ ఖైదీగా పలుమార్లు, చాలా రోజులు ఉన్నానని సామాన్య ఖైదీలకు సైతం చిన్న వ్యాధులు వచ్చినా వెంటనే జిల్లా ఆసుపత్రికి పంపుతారని మరి 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు విషయంలో నిర్లక్ష్యం వహించడం ముఖ్యమంత్రి, ప్రభుత్వ ఒత్తిడితోనే అని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. సాక్షాలు, ఆధారాలు లేకుండా ఏ తప్పు చేయని చంద్రబాబు నాయుడు ను జైలుకు పంపి, ఆయన ఆరోగ్యం బాగా లేకపోయినా జైలు నుండి ఆసుపత్రికి తీసుకెళ్లకుండా ఆయన్ను హింసించి, పైశాచిక ఆనందం పొందుతు న్నారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు 5 కిలోల బరువు తగ్గినందున కిడ్నీలపై ప్రభావం చూపుతుందని తెలిసినా ఆసుపత్రికి పంపకుండా, వాటర్ ట్యాంక్‌లో నీరు అపరిశుభ్రతగా ఉన్నా, వాటిని శుభ్రం చేయ కుండా చంద్రబాబు ను హింసిస్తున్నారని ఆయన ఆవేదన ఆందోళన వ్యక పరిచారు. వైసిపి కార్యకర్తలు, నేతలు చంద్రబాబు, నారా లోకేష్ నుండి చాలామంది అగ్ర నేతలను తిడుతూ, వీడియోలు పెడుతూ ఆనందం పొందుతున్నారని, ఇది నీచ రాజకీయానికి పరాకాష్ట అని ఆయన ఎద్దేవా చేశారు. ఏనుగును చూసి కుక్కల మంద మొరగాల్సిందే తప్ప, ఏనుగు స్థాయికి రానన్నది నగ్న సత్యం అని తెలుసుకుంటే మంచిదని ఇలాంటి కుక్కలకు తగిన సమయంలో బుద్ధి చెప్తారని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. స్కిల్ కేసులో జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిందితుడని చెప్పిన ప్రభుత్వం నేడు ఆయన నిందితుడే కాదని హైకోర్టుకు సీఐడీ నివేదిక ఇచ్చిందని, రాబోవు రోజుల్లో స్కిల్ కేసులో సాక్షాలు ఆధారాలు, చూపించలేక చంద్రబాబు నాయుడును కూడా నిందితుడు కాదని చెప్పే రోజులు దగ్గరలోనే ఉందని రెడ్యం తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నేత, కేసీ కెనాల్ ప్రాజెక్టుకమిటీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖర్ రెడ్డి, తెదేపా సీనియర్ నేత నాగేశ్వర్ రెడ్డి లు పాల్గొన్నారు.

- చంద్రబాబును ఆసుపత్రి పంపకపోవడానికి కారణం ప్రభుత్వ ఒత్తిడితోనే
- ఏనుగును చూసి కుక్కలు మొరిగినట్లు వీడియోలు తీసి పైశాచిక ఆనందం పొందుతారా
- సంచలన ఆరోపణలు చేసిన ఏపీఎస్‌ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, తెదేపా రాష్ట్ర సీనియర్ నేత రెడ్యం

# ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని గ్రాడ్యుటీ అమలు చేయాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్ :** ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దు చేయాలని గ్రాడ్యుటీ అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ పులివెందుల పట్టణంలోని సిఐటియు అంగన్వాడి కార్యకర్తలకు మాస్ క్లాసెస్ నిర్వహిం చడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు ఫేస్ యాప్ రద్దుచేయాలి,ఐసిడిఎస్ కి డబ్బుల కేటాయింపు పెంచాలి,అంగన్వాడీ విద్యను బలోపేతం చెయ్యాలి.పిల్లలకి యూనిఫామ్, అమ్మఒడి అమలు చెయ్యాలి,గర్భిణీ,బాలింతలకు ఇస్తున్న రేషన్ క్వాలిటీ,క్వాంటీటిని పెంచాలి,సెంటర్ నిర్వహణకు ప్రతీ నెల ఒక గ్యాస్ సిలిండర్ ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి.అంగన్వాడీలకు తెలంగాణా కన్నా అదనంగా వేతనాలు పెంచాలి.గ్రాట్యూటీ అమలు చెయ్యాలి.మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి,సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని,సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి పులివెందుల అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సలీమా,పద్మ, సుధా, నాగవేణి,కృష్ణవేణి వర్కర్స్ అండ్ హెల్పర్స్ పాల్గొన్నారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్నటువంటి తీరు మార్చుకోవాలి

### జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి ముక్రమ్ చాంద్



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్షాల పట్ల వ్యవహరిస్తున్నటువంటి తీరు మార్చుకోవాలని జనసేన పార్టీ రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శి ముక్రమ్ చాంద్ సామర్లకోట ప్రజా వేదిక నుండి ముఖ్యమంత్రివర్యులు ప్రతిపక్షాల పట్ల చేసినటువంటి వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా దుమారం అలజడిని తీసుకొచ్చాయి పవన్ కళ్యాణ్ పట్ల చంద్రబాబు నాయుడు పట్ల ఆయన మాట్లాడినటువంటి మాటలు ఏదైతే ఉన్నాయో ఆ స్థాయిలో ఉండే వ్యక్తి అవి మాట్లాడక ఉండి ఉంటే బాగుండేది ప్రతిపక్షాల వ్యక్తిగత జీవితాల్లో తొంగి చూడడం అనేది చాలా బాధాకరమైన విషయం మహిళా లోకాన్ని కించపరిచే విధంగా భార్య అనే పదాన్ని పూర్తిగా వ్యంగ్యంగా మార్చేశారు ముఖ్య మంత్రి చాలా తప్పు రాజ్యాంగబద్ధంగా ప్రతిపక్షా లను సహించాల్సిన ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడడం బహుశా ఈ దేశంలోనే మొట్టమొదటిసారి గతంలో పలుమార్లు ఆయన ముఖ్యమంత్రి అని కూడా మరిచి మాట్లాడారు అప్పుడు కూడా ఖండించడం జరిగింది. ఆ స్థాయిలో వ్యక్తి పలుమార్లు ఆ ప్రస్తావన తేవడం అనేది చాలా బాధాకరం ప్రతిపక్షాలను పాలకు పక్షము ముఖ్య మంత్రి గౌరవించుకోవాలి ప్రజా ఉపయోగకరమై నటువంటి పరిస్థితుల్లో ప్రతిపక్షాలు విమర్శనా ర్థాలతో పాలకుపక్షాలను దుమ్మెత్తి పోయడం సహజం అంత సంబడానికి ముఖ్యమంత్రి స్పందించి ప్రతిపక్షాల పట్ల తీవ్రంగా విరుచుకు పడడం ఇది మంచి పద్ధతి కాదు ముఖ్యమంత్రి గారు మాట్లాడాల్సింది ఈ రాష్ట్రంలో చాలా ఉన్నాయి మీరు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన వాగ్దానాలు పట్ల మరిచిపోయారు వాటి గురించి మాట్లాడండి రాయలసీమ వెనుక బాటుతనం గురించి మాట్లాడండి వెనుకబాటు ధనం గురించి మాట్లాడండి యువత తప్పుదారి పడుతున్నారు రాష్ట్రంలో దాని గురించి మాట్లాడండి రోజువారి ఎలక్ట్రికల్ బిల్లులు బాదుడే బాధలు దాని గురించి మాట్లాడండి ఆర్టిసి చార్జీలు ఇప్పటికి 8 టూర్లు పెంచారు దాని గురించి మాట్లాడండి మీ ప్రభుత్వం వచ్చినాక పూర్తిగా ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ నెత్తిన శతకోపం పెడుతూ నాలుగు సంవత్సరాలు ఖాళీ చేశారు సమయము సందర్భాన్ని బట్టి మాట మార్చడం మీకు అనువాదిగా మారి పోయింది ఎందుకేన మీకు ప్రజలు ఎన్నుకునింది మీరు చెప్పింది ఒకటి చేసింది ఒకటి చెప్పింది ఏది చేయలేని పరిస్థితిలో మీ ప్రభుత్వం నడుస్తుంది 2024లో మీ పార్టీ ఓటిపిపాలవుతుంది ఆ విషయమై మతిభ్రమించి మీరు మాట్లాడు తున్నారు అని రాష్ట్రంలో ప్రజలు అనుకుంటున్నారు మీ మాటలను నమ్మి మోసపోయామని రాష్ట్ర ప్రజ లు చాలా బాధపడుతున్నారు సంవత్సరాలు పాటు మా చేతులారా రాష్ట్రాన్ని వెనక్కి నెట్టుకున్నామా అనే ఆలోచనలో పడిన ఈ రాష్ట్ర ప్రజలు రాబోయే రోజుల్లో నైనా ఒక మంచి ప్రభుత్వాన్ని పవన్ కళ్యాణ్ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తీసుకురావాలని చెప్పి ఆలోచన మొదలైంది చాలా అవసరం కూడా రాష్ట్ర భవిష్యత్తు కోరి భావితరాల భవిష్యత్తుకు ఒక మంచి ప్రభుత్వం అవసరము ఇటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రము ఎప్పుడు చూసి ఉండదు. ప్రతిపక్షాలను సరైన రీతిలో గౌరవించుకోలేని ముఖ్యమంత్రి మనకు అవసరమా అని నేను అడుగుతున్నా ఇకనైనా రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి మార్పును కోరుకోవాలి అనవసరమైన కేసుల్లో చంద్రబాబు నాయుడుని ఇరికించినంత మాత్రాన న్యాయస్థానాల్లో న్యాయమే గెలుస్తుంది న్యాయస్థానంలో ఎన్ని మొట్టికాయలు పడిన మీకు సిగ్గు శరం లేదు ఈరోజు కూడా కోర్టు వారు చంద్రబాబు నాయుడు కి ఒక కేసులో బెయిల్ ఇవ్వడం శుభ సూచకం ముందు చాలా శుభ పరిణామాలు ఈ రాష్ట్రం చూడబోతోంది ఈ వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వం పూర్తిగా ప్రజలు విస్మరించేశారు కనుక మీరు మార్చుకోవాలి మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయి మీరు పవన్ కళ్యాణ్‌కి కచ్చితంగా క్షమాపణలుచెప్పాలి మా జనసేన పార్టీ డిమాండ్.చేస్తున్నాము అన్నారు.

# నేటి నుంచి పాఠశాలలకు దసరా సెలవులు

### - ఎంఈఓ 2 భాస్కర్




**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు ప్రవేట్ పాఠశాలలకు నేటి నుంచి అనగా శనివారం నుంచి దసరా సెలవులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మండల విద్యాశాఖ అధికారి 2భాస్కర్ తెలిపారు. శుక్రవారం భాస్కర్ మాట్లాడుతూ నేడు అక్టోబరు 14 నుంచి 24 వరకూ దసరా సెలవులను ఖరారు చేస్తూ ఆదేశాలు ఇచ్చింది.తిరిగి అక్టోబరు 25న పాఠశాలలు తెరుచుకుంటాయని పాఠశాల విద్యాశాఖ వెల్లడించింది. మొత్తం 11 రోజుల పాటు పాఠశాలలకు దసరా సెలవులు ఉంటాయని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది అని భాస్కర్ తెలిపారు.

# పంతగాని నరసింహ ప్రసాద్ నటించిన సగిలేటి కథ చిత్రంలో నటన అమోఘం




**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని లక్ష్మీ ప్యారడైజ్ సినిమాహాలు లో శుక్రవారం విడుదలైన సగిలేటి కథ అనే తాను నటించిన సినిమా ప్రదర్శన అభిమానులతో కుటుంబ సభ్యులతో కలసి చిత్ర ప్రదర్శన తిలకించారు. ఈ సందర్భంగా ఆయన స్వగృహం నుంచి సినిమా హాల్ వరకు డప్పులతో అభిమానుల మధ్య కేరింతలతో నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన అభిమానులు, బంధువులు,టిడిపి శ్రేణులు, అభిమా నుల మధ్యచిత్ర ప్రదర్శనలో పాల్గొన్నా రు.ఈ చిత్రంలో పంతగాని నటనను చూసి అభిమానులు అవాక్కైపోయి ఒక్కసారిగా అందరూ జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు బొక్క సం సునీల్, సూర్య ప్రకాష్ నాయుడు, బీసీ నాయకులు అమర్, కస్తూరి దినేష్ నాయుడు, కూని చంద్రయ్య, జుబేద్, ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలకు పొద్దుటూరు ఎమ్మెల్యేని ఆహ్వానించినఆర్యవైశ్య సభ అధ్యక్షులు సురిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులో అంగరంగ వైభవంగా అమ్మవారి శాలలో జరగనున్న దసరా ఉత్సవాలు ,దేవి శరన్నవ రాత్రిఉత్సవ వేడుకలకు ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డిని ప్రొద్దుటూరు లోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించిన ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సురిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా, ఉపాధ్య క్షులు యలవలి, హరికిషన్ దొంతు వెంకట సుబ్బయ్య సెక్రెటరీ దరీశా వారహాలుగారి సునీల్ కుమార్,కోశాదికారి ఏలిసెట్టి వెంకట గురు ప్రసాద్ పాల్గొన్నారు.



## శ్రీచైతన్య పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు.



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరులోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలను పాఠశాల యాజమాన్యం శుక్రవారం ఘనంగా జరుపుకుంది పాఠశాల విద్యార్థులకు దుర్గామాత వేషధారణ వేయించారు. పాఠశాల ఏజీఎం సురేష్ మాట్లాడుతూ విద్యార్థులకు దసరా ఎందుకు వచ్చింది తర్వాత జరిగిన పరిణామాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుమన్ గౌడ్, జానకిరామ్ ఇన్చార్జ్ ఉపాధ్యాయిని సునంద, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు దసరా ఉత్సవాలు సంబరాలు అంబరాన్ని అంటే విధంగా ఘనంగా నిర్వహించారు.

## రేపటి నుండి అమ్మవారి శాలలో దసరా శరన్నవ రాత్రులు

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** స్థానిక పట్టణం మెయిన్ బజార్ లో వున్న శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరీ దేవి ఆలయం (అమ్మవారి శాల) నందు ఈనెల 15 వ తేదీ నుండి విజయదశమి వేడుకలు ప్రారంభం అవుతాయని ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్ రావు తెలిపారు. శుక్రవారం స్థానిక అమ్మవారి శాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రొద్దుటూరులో 133 సంవత్సరాలు క్రితం వెలసిన శ్రీ వాసవీ మత్కన్యకా పరమేశ్వరి దేవి అమ్మ వారు ( అమ్మవారిశాల) లో దేవి శరన్నవరాత్రి వేడుకలను వైభవంగా ప్రతీ ఏటా నిర్వహిస్తున్నామని, దసరా వేడుకలకు రెండవ మైసూరు గా ప్రసిద్ధి గాంచిన అమ్మవారిశాల వేడుకలకు సర్వం సిద్ధం చేశామని తెలిపారు. నవరాత్రి వేడుకల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అట్టహాసంగా సంబరాలు జరుపుకునేందుకు అన్నీ సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రతి రోజు సాయంత్రం అమ్మవారు ప్రత్యేక అలంకారం తో భక్తులకు దర్శనం ఇస్తారని, దసరా వేడుకలకు తలమానికం అయిన విజయదశమి రోజు నిర్వహించే తొట్టి మేరవణి గ్రామోత్సవం కనులవిందుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. పోలీసు యంత్రాంగం తో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సభ సభ్యులు మురికి నాగేశ్వరరావు, జొన్నలగడ్డ రవీంద్ర బాబు, కామిశెట్టి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం...



**పెద్దతిప్ప సముద్రం, మేజర్ న్యూస్:** పేదల సంపూర్ణ ఆరోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ మహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్దతిప్ప సముద్రం మండలంలోని పట్టేంవాండ్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. ఈ వైద్య శిబిరాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జడ్పీటీసీ శివన్న, మండల సచివాలయ కన్వీనర్ డ్రిప్ రమణ, వైసీపీ మండల అధ్యక్షుడు గణపతి రెడ్డి, వైస్ ఎంపీపీ శోభాశంకర్, ఎంపీడీవో గిరిధర రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు దూళం రవికుమార్ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీదేవి శ్రీనివాసులు, కందుకూరు సర్పంచ్ రహంతుల్లా, వైద్యులు యస్థాని, సాయి నిహారిక, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరత్నమ్మ, ఆర్డబ్ల్యూఎస్ మెకానిక్ చంద్రశేఖర్, వైసీపీ నాయకులు సుబ్బరాం, చంద్ర, వలంటీర్లు సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి సంకెళ్ళా!

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడి అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ, ఆయనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు నారా ఖర్జూరనాయుడు, శ్రీమతి అమ్మణ్ణమ్మ దంపతుల చిత్రపటానికి పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో స్థానిక పొట్టిపాడు రోడ్ కూడలి నందు పూలమాల వేసి నివాళులు అర్పించి, అభివృద్ధి కి సంకెళ్లా అంటూ నినదిస్తూ బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో వరుసగా 34 వ రోజు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్చార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, నందమూరి యువసేవాసమితి కార్యదర్శి గంగుల చైతన్యకృష్ణారెడ్డి, కార్యవర్గసభ్యులు ఎమ్.లక్ష్మీనారాయణ, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నిత్య పూజస్వామి తలనీలాల వేలం పాట వాయిదా

**సిద్దవటం మేజర్ న్యూస్:**మండలంలోని వంతాటిపల్లె గ్రామ సమీపంలోని లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ న్యిపూజ స్వామి ఆలయంలో కార్తీక మాసంలో భక్తులు స్వామి వారికి సమర్పించుకునే తలనీలాలు వేలపాటను వాయిదా వేసినట్లు ఆలయం ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఈ తలనీలాల వేలంపాట రూ. 2 లక్షల 30 వేలు పలికిందన్నారు. శుక్రవారం రంగనాయక స్వామి ఆలయంలో వేలం పాటను నిర్వహించగా రూ. 2 లక్షల 6 వేలు వరకు పాటాదారుల వేలం పాట పాడంటంతో పాటను వాయిదా వేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కడవ దేవాదాయ శాఖ ఈఓ ఎ. శ్రీనివాసులు, ఆలయం చైర్మన్ కొండారెడ్డి, ఆలయ సిబ్బంది చంద్ర, పాటాదారులు తదితరులు పాల్గొన్నారు.

## జగజీవన్ రామ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:**ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం రామానుజపురం గ్రామంలో స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ జగజ్జీవన్ రామ్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మేకల ఆంజనేయులు డిమాండ్ చేశారు. జమ్మలమడుగు యస్సి కాలనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మేకల ఆంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిత్యము దళితులపైన, మహిళల పైన దాడులు జరుగుతున్నాయని దాడులను అరికట్టడంలో వైస్సార్సీపీ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు.నిన్న కాకినాడ జిల్లా సామర్లకోటలో వైస్సార్ జగనన్న కాలనీల ప్రారంభోత్సవానికి సునీల్ కుమార్ అనే దళిత డ్రైవర్ ని చంపి పార్సెల్ చేసిన ఎమ్మెల్సీ అనంతబాబును స్వయాన తన బస్సులో ఎక్కించుకొని రావడం చూస్తుంటే యస్సి,ఎస్టీల పట్ల జగన్మోహన్ రెడ్డి గారి నిరంకుశ వైఖరి అర్థమవుతుందని, ఇప్పటికే యస్సి, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, యస్సి, ఎస్టీ కార్పొరేషన్ నిధులు పక్క దారి మళ్లించిన ఘనత ఈ ముఖ్యమంత్రికే చెల్లుతుందని,ఈ ముఖ్యమంత్రికి యస్సి, ఎస్టీల పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అనంతబాబు ఎమ్మెల్సీ సభ్యత్వాన్ని రద్దుచేసి ఆయనను జైలుకు పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పియస్ సీనియర్ నాయకులు కారపకుల రాజ శేఖర్, దళిత నాయకులు సుధాకర్,ఓబులేసు, తులసి కాంత్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్యే మేడా



**సుండుపల్లె మేజర్ న్యూస్** సుండుపల్లి మండలం పెద్దినేని కాలవ గ్రామపంచాయతీ లో జరిగిన ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ పేదవాని గుండెచప్పుడు తెలిసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని, పేదల ఆరోగ్యానికి భద్రత కల్పించాలని, సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజలకు ఆనందం అందించాలని గొప్ప సంకల్పంతో మహోన్నతమైన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, తండ్రికి తగ్గ తనయుడిగా గొప్ప మనసుతో, దృఢ సంకల్పంతో ఎన్నో బృహత్ కార్యక్రమాలకు చేస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలు అన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ రాజమ్మ, జడ్పీటీసీ ఇస్మాయిల్,ఎంపీడీవో రామచంద్ర, ప్రథమ వైద్యులు సునీల్ నాయక్, ఇన్చార్జి ఎమ్మార్వో మహేశ్వర్ రెడ్డి, జే సి ఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, ఆకుల శ్రీనివాసులు, సర్పంచులు, మండల ఎంపీటీసీలు సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు వార్డ్ నెంబర్ సుబ్బరామరాజు, మహేశ్వర్ రెడ్డి, బాబు రెడ్డి, చింటూ రెడ్డి, డైరెక్టర్ రాజు, నరసింహారెడ్డి, హరి, ఎక్స్ ఎంపీటీసీ రమణ, స్కూల్ కమిటీ చైర్మన్ రమణ, అశోక్,వైద్య అధికారులు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకు వైకాపా కుట్రలు

**- టిడిపి ఎమ్మెల్సి భూమిరెడ్డి రాం భూపాల్ రెడ్డి**

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఏపీలో వచ్చే ఏడాది జరిగే శాసనసభ ఎన్నికల్లో టిడిపి శ్రేణుల నైతిక స్థైర్యం దెబ్బ తియ్యడానికే టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసులు బనాయించి గత 34 రోజులుగా జైలులో నిర్బంధించారని టిడిపి ఎమ్మెల్సి భూమి రెడ్డి రాంభూపాల్ రెడ్డి ఆరోపించారు.శుక్రవారం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టుకు సంఘీభావంగా రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రికి జైలులో సరైన వసతులు కల్పించడం లేదని,వైద్యుల పర్యవేక్షణ కొరవడిందన్నారు.దీనివలన అయన 5 కిలోలు బరువు తగ్గారని,చంద్రబాబుకు సరైన వైద్య సేవలు అందడం పోవడం బాధాకరమని పేర్కొన్నారు.జైలులోనే చంద్రబాబును నానా ఇబ్బందులకి గురి చేసి అంతమెందించే కుట్ర జరుగుతోందనే అనుమానాన్ని వ్యక్తం చేశారు.ఏదేని పొరపాటు జరిగితే రాష్ట్రం అగ్ని గుండం మారుతుందని హెచ్చరించారు.కేవలం రాజకీయ దురుద్దేశంతో పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దొరస్వామి నాయుడు,నవీన్ చౌదరి,రాటకొండ మధుబాబు,ప్రతాప్,వినోద్ కుమార్,రాజన్న రెడ్డప్ప,బి.వి.స్వామిలు పాల్గొన్నారు.

## పింఛా డ్యామ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామపంచాయతీలోని పింఛా డ్యామ్ పుర :నిర్మాణ పనులను రాజంపేట శాసనసభ్యులు మేడ మల్లికార్జున్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఇరిగేషన్ మరియు కాంట్రాక్టర్ లను పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అలాగే డ్యామ్ పనులను దృఢంగా పతిష్టంగా చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామస్వామి రెడ్డి, , జడ్పిటిసి ఇస్మాయిల్, అగ్రి అడ్వైజర్ చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రెహమాన్ ఖాన్, ఆకుల శ్రీనివాసులు , మహేశ్వర్ రెడ్డి,చింటూ రెడ్డి, బాబు రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, రెహమాన్ ఖాన్,వైఎస్ఆర్ సిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, బేరిపల్లి రఫిక్, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను వేధించిన వారికి పదవులు కట్టబెట్టడం దురదృష్టకరం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** మహిళలను వేధింపులకు గురిచేసిన వారికి పదవులు కట్టబెట్టడం అనైతికమని బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ అంజనా చౌదరి విమర్శించారు.శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో బిజెపి పార్టీని నిర్వీర్యం చేసేందుకు అధ్యక్షులు సాయి లోకేష్ కోవర్టుగా మారారని ఆరోపించారు.గత కొన్ని సంవత్సరాల నుండి పార్టీ కార్యక్రమాల్లో లేని వారిని జిల్లా ప్రధాన కార్యదర్శులుగా,మోర్చా అధ్యక్షులుగా నియమించడం అప్రజాస్వామికమని పేర్కొన్నారు.అలాంటి వారిని వెంటనే బాధ్యతల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.విలువలతో కూడిన బిజెపి పార్టీలో దారుణమైన వ్యక్తులకు బాధ్యతలు లభిస్తాయా అని ఆమె ఆశ్చర్యం వ్యక్తం చేశారు.రాజంపేట జిల్లాలో బిజెపి అభివృద్ధికి ఎన్నో త్యాగాలు చేసి అహర్నిశలు శ్రమించిన నాయకులను,కార్యకర్తలను విస్మరించి ఏకపక్షంగా జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ వ్యవహరిస్తూ పార్టీ మూల సిద్ధాంతాలకు క్రమశిక్షణకు తిలోదకాలు ఇస్తున్నాడని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్వప్న,పట్టణ మహిళా మోర్చా నాయరాలు రమణమ్మ,ప్రధాన కార్యదర్శి మీనా తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్లను తనిఖీ

**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు విద్యుత్ సబ్ స్టేషన్ ను శుక్రవారం మదనపల్లి డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యుగంధర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ముందుగా ఈ ఈ కి స్థానిక ఏ ఈ రామ లక్ష్మణ్ మరియు సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి విద్యుత్ శాఖలో పని చేస్తున్నవారు విధుల పట్ల శ్రద్ధతో పనిచేయాలని అన్నారు.సబ్ స్టేషన్ లోని విద్యుత్ సరఫరాను.. సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సరఫరా చేసే లాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగించకుండా తగు చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని వెల్లడించారు. విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం వహిస్తూ.. అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు సిబ్బంది పనితీరు పై ఫిర్యాదులు వస్తే.. వారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్ డా.బి.శ్రీనివాసులు గారు తెలియ జేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ప్రొఫెసరు.కె.రఘుబాబు, డీన్,వై.వియు కడప,ప్రొఫెసర్. ఎన్.వెంకటరామిరెడ్డి జంతుశాస్త్ర విభాగాధిపతి మరియు ఎన్.ఎస్.ఎస్.కోఆర్డినేటర్, వైవియూనివర్సిటీ,పులివెందుల ఎమ్.ఇ.ఒ.బి.వీరా రెడ్డి మరియు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ బి.వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రఘుబాబు గారు మాట్లాడుతూ కొత్తగా చేరిన విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యతో పాటు నైపుణ్యాన్ని కూడా పెంపొందించుకోవాలని ఉన్నత విద్యా అవకాశాలను పొందాలని తెలియజేశారు.ప్రొఫెసర్ వెంకటరామిరెడ్డి గారు మాట్లాడుతూ విద్యతో పాటు సామాజిక సేవా దృక్పథం పెంపొందించుకొవాలని ఉన్నత విద్యావకాశాలను పొందాలని తెలియజేశారు.మరియు ఈ కార్యక్రమంలో వీరారెడ్డిగారు మరియు వెంకట సుబ్బయ్య గారు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తామని తెలియజేశారు.ఎస్.బి.ఐ.టౌన్ బ్రాంచ్ మేనేజర్ ఎమ్.వి.వెంకట రత్నంగారు,టెక్నికల్ పబ్లికేషన్ మరియు విజయం పబ్లికేషన్స్ యాజమాన్యం వారు పోటీలలో గెలుపొందినవారికి బహుమతుల రూపంలో ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో చివరగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధీర,పి.ఆర్.ఒ.డా.సి.బాలనారాయణ, డా.యు.శ్రీనీత,డా.కె.విజయలక్ష్మి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం

**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** మండలం లోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని గోపవరం మూడవ సచివాలయం పరిధి కి చెందిన భగత్ సింగ్ కాలనీ శ్రీనివాస పురం ఆచార్ల కాలనికి చెందిన ప్రజలకు హౌసింగ్ బోర్డ్ లోని పంచాయతీ కార్యాలయం వద్ద మండల తాసిల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష" వైద్య శిబిరం లో పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీ.పీ.యం.ఓ శశిభూషణ్ రెడ్డీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం పేద ప్రజలకు వరం అని ప్రజలందరూ ఈ కార్యక్రమం లో పాల్గొని వైద్య ఆరోగ్య సేవలను ఆరోగ్య శ్రీ పైపొందాలని కోరారు, ప్రొద్దుటూరు తాలూక ఏపిఎన్జీఓ అధ్యక్షుడు(ఆఫ్తాల్మిక్ ఆఫీసర్) కె.జే.రఘురామిరెడ్డి మాట్లాడుతూ వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయ సిబ్బంది,ఆశా కార్యకర్త లు అంగన్ వాడీ కార్యకర్త లు ఇంటింటి సర్వే చేసి టోకన్స్ ఇచ్చి ఆరోగ్య సమస్య లను గుర్తించారని పేర్కొన్నారు. సర్పంచ్ గద్ద. మెష ఉప సర్పంచ్ రాఘవేంద్ర రెడ్డి యంపీటీసీ దస్తగిరి రెడ్డి పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి , మహేశ్వరి. హెచ్ ఈ శోభరాణి సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్, చంద్ర కళ , ఫార్మాసిస్టు శ్రీధర్, ఆరోగ్య సిబ్బంది బేబి చంద్ర శేఖర్ సుమలత సుబ్బయ్య లక్ష్మినారాయణ శ్రీనివాస్ ఆరోగ్య మిత్ర సుబ్బలక్ష్మి .సచివాలయ సిబ్బంది శ్రీదేవి సాయ్ కుల్లాయమ్మ ఆశా కార్యకర్త లు కళ్యాణి నాగలక్ష్మి రంగమ్మ నాగలక్చమ్మ అంగన్ వాడీ కార్యకర్త లు రామసుబ్బమ్మ, యల్లమ్మ రాణీ రమణమ్మ వరలక్ష్మి సుశీలమ్మ గౌసర్ బేగం సుశీలమ్మ ప్రజలు పాల్గొన్న పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై టీడీపీ శ్రేణులు నిరసన...



బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు బి. కొత్తకోట తెలుగుదేశం పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు శుక్రవారం తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ ఆదేశాలతో రాజమండ్రి జైలు లో చంద్రబాబునాయుడుకి తగిన సదుపాయాలను, వైద్య సౌకర్యాలను, కల్పించడంలో అధికార పార్టీ నిర్లక్ష్యం వహిస్తోందని తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బంగారు వెంకటరమణ, మండల ప్రధాన కార్యదర్శి దేవరింటి కుమార్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎండి మస్తాన్, క్లస్టర్ ఇంచార్జ్ కనకంటి ప్రసాద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుకుమార్, మాజీ మండల కన్వీనర్ దేరంగుల నారాయణ, మాజీ ఉప సర్పంచ్ షమీఉల్లా, తెలుగు యువత టౌన్ అధ్యక్షులు చాకన రాజా, టీడీపీ నాయకులు పద్మనాభం, గట్టు వెంకట్ నారాయణ, శిల్ప అంజి, పెయింటర్ నాగరాజు, శివ, దేవుడు నాగరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వాక్ ఫర్ ఫ్రీడం పోస్టర్ల ఆవిష్కరణ...

తంబళ్లపల్లి, మేజర్ న్యూస్, అక్టోబర్ 13: మూమెంట్ ఇండియా వారి సహకారంతో హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా పై అవగాహన కోసం వాక్ ఫర్ ఫ్రీడం పోస్టర్లను ఎస్సై లోకేష్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతూ ఆధునిక కాలంలో సైతం ఎంతోమంది మానవులు రోలోభాలకు గురై అక్రమ రవాణా తో బానిసలుగా మగ్గుతున్నారని వారికి సంఘీభావం తెలుపుతూ శనివారం తంబళ్లపల్లెలో వాక్ ఫర్ ఫ్రీడమ్ ర్యాలీ ఎస్సై లోకేశ్ రెడ్డి ఆధ్వర్యంలో చేపడతామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సిబ్బంది సిరాజ్, కళ్యాణ్, నాగేంద్ర, పురుషోత్తం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రబాబుకు బెయిల్ రావడం పై సర్వత్ర హర్షం



**గుర్రంకొండ మేజర్ న్యూస్:** అన్నమయ్యజిల్లా గుర్రం కొండ మండలంలో శుక్రవారం కిషోర్ కుమార్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతఎదిగినా ఒదిగి ఉండాలన్న మాట మర్చిపోయి,ప్రతి పక్షాలపట్ల నియంతలా ప్రవర్తించడం,కక్షలు కార్పణ్యాలకు దిగడం ప్రతిపక్షాలను హింసించడం తప్ప సాధించింది ఏమిలేదని, జగన్ కు ఇక ఆర్నెల్లుపోతే అధికారం ఉంటుందో ఊడుతుందో అన్న భయం పట్టుకొందని,లితెలుగుదేశంపార్టీ జాతీయప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జగన్మోహన్ రెడ్డిపై మండిపడ్డారు.కిషోర్ కుమార్ రెడ్డి గుర్రం కొండలోని ఓ కార్యక్రమంలో పాల్గొని టీడీపీ నాయకులతో, కార్యకర్తలతో సమావేశం అయ్యారు.ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్ట్ వెనుక కక్ష సాధింపు చర్యలతో రాష్ట్రంలో వ్యవస్థలు, అధికార యంత్రాంగాన్ని ఉపయోగించు కొంటు న్నారనడానికి ఇదొక నిదర్శనమని సామాన్య ప్రజానీకానికి అర్థమైందని అన్నారు.?రాజకీయాల్లో శాశ్వత మిత్రులు ఉండాలే కానీ శాశ్వత శత్రువులు గా చూడటం జగన్మోహన్ రెడ్డికు తగదని పగ, ప్రతీకారాలతో ఒరిగేదేమీ లేదని అన్నారు. చంద్రబాబుసాగునీటి ప్రాజెక్టుల సందర్శన నేపథ్యంలో అంగళ్ల కూడలిలో ఘటన చోటు చేసుకుంది. చంద్రబాబు ర్యాలీ అంగళ్ల కూడలి చేరుకోగానే అధికార పార్టీకు చెందిన ఫిర్యాదు దారులు, వైకాపా మద్దతుదారులు ఆయన కాన్వాయ్ పై రాళ్ల దాడిచేశారు.ఆక్రమంలోనే చంద్రబాబుకు ఆయన భద్రతా సిబ్బంది రక్షణగానిలిచారు.

లిజనసేన,టీడీపీ కలిసి పోటీ చేస్తామన్న ప్రకటనతో వైకాపా నేతల గుండెల్లో గుబులు మొదలైందని ఆశలు అడు గంటాయని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ తో ప్రజల్లో ఎగిసి పడుతున్న ఆగ్రహ జ్వాలలతో వైకాపా నేతలు కొట్టు కోపోవడం ఖాయమని.?అధికార బలంతో విచ్చలవిడిగా ప్రతీకార చర్యలకు పాల్పడుతున్న వైకాపా అధికారం కోల్పోతే తమపరిస్థితి ఏంటని వైకాపా నేతల్లో కలవరం మొదలైందని అన్నారు.రేపు తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే తమపరిస్థితి ఎలా ఉంటుందని అంతర్గత సంభాషణల్లో వైసీపీనేతల్లో అందోళన తీవ్ర స్థాయికి చేరినట్లు అనుమానం వ్యక్తపరిచారు. అక్రమకేసులు,వ్యక్తిగత కక్షలు,కక్షసాధింపు చర్యలతో అధికారం ఉంది అంటూ "పాడిందేపాటరా పాచిపళ్ల రాతరా" అంటూ ఆట మొదలు పెట్టిన వైకాపా ప్రభుత్వానికి తెలుగుదేశంపార్టీ తొందరలోనే ముగింపు పలుకుతుందని హెచ్చరించారు. మాజీ సమాచారహక్కు చట్టం కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ టీడీపీ మండల అధ్యక్షులు జగదీష్,మాజీ సర్పంచ్ నౌషాద్,దద్దాల హరిప్రసాద్ నాయుడు, రంజిత్,జయసూరి, చెర్లోపల్లి హరి,శెట్టిపల్లి సర్పంచ్ వెంకటరమణ, యగ్బాల్,తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష....గ్రామీణ ప్రాంత ప్రజలకు శ్రీరామరక్ష -ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** పేదలందరికీ సంపూర్ణ ఆరోగ్యం మెరుగైన వైద్యం అందించేందు కోసం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గ్రామాలలో పండుగలా నిర్వహిస్తున్నారని అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షుడు మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డెయ్య లు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని లక్కిరెడ్డిపల్లి జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి వారు ఇరువురు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష గ్రామీణ ప్రాంత ప్రజలకు శ్రీరామరక్ష లాంటిదని తెలియజేశారు. నిరుపేదలకు వైద్యం అందించేందు కోసం ప్రభుత్వం వైద్య సిబ్బందిచే ఇంటింటా తిరిగి అనారోగ్యాలను గుర్తించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరమైన వారికి కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్సలు చేసే విధంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారని తెలిపారు.పేదలందరికీ ధనవంతుడుతో సమానంగా ఆరోగ్య సేవలు అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేశారని, తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణారెడ్డి,ఎం. ఈ.వో.చక్రే నాయక్, వెంకటసుబ్బయ్య,కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపిటిసి దస్తగిరి, ఉప సర్పంచి రాజారెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ విజయ భాస్కర్, గంగమ్మ ఆలయ చైర్మన్ నరసింహారెడ్డి, సర్పంచులు గడ్డం కళ్యాణి ప్రభాకర్ రెడ్డి, శిద్దక నాగిరెడ్డి, వార్డు మెంబర్లు కాజా, సైమన్, రవి ఆచారి,ముస్లిం మైనార్టీ నాయకులు జాకీర్, అబ్దుల్ నభి, సాహెబ్, యిస్మాయిల్, బాబ్జాన్, శ్రీనివాసులు, పురుషోత్తం, హరికృష్ణ, రవి,వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఘనంగా రాహుకాల పూజలు

**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన అన్నమయ్య జిల్లా, రాయచోటి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్, ఆలయ కార్యనిర్వాహణాధికారి రమణారెడ్డి, పాలక మండలి సభ్యులు, ఆలయ అర్చకులు శంకరయ్య స్వాములవారు భద్రకాళీ అమ్మవారిని వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలతో, నిమ్మకాయ, దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం రాయచోటి పట్టణంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి భద్రకాళీ అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో రాహు కాల పూజలను చేపట్టారు. ఈ సందర్భంగా రాహుకాల పూజ విశిష్టతను వివరించి, భక్తులందరికి తీర్థ ప్రసాదాలను అందజేశామనీ ఆలయ ఈ.ఓ. రమణారెడ్డి తెలిపారు



## ప్రకృతి వ్యవసాయ అధికారుల సందర్శన

**లింగాల మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని చిన్న కుడాల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ స్టేట్ పర్సన్ సురేందర్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రామకృష్ణంరాజు ప్రకృతి వ్యవసాయం చిన్న కూడల గ్రామంలో వెరిఫికేషన్ రావడం జరిగింది. ఫీల్డ్ లో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయం రైతులు పొలాల్లో ఏ విధంగా ఆచరిస్తున్నారన్న విధానం పైన వాటిని రికార్డు రూపంలో ఏ విధంగా రాసినారన్న విధానాన్ని చూడడం జరిగింది. ప్రకృతి వ్యవసాయ మండల గ్రామ సిబ్బందిని ఫీల్డ్ లెవల్లో రైతులు ఏ ఏ పంటల పైన ఆచరిస్తున్న పద్ధతుల పైన అడిగి తెలుసుకోవడం జరిగింది, అదేవిధంగా రైతులకు వినూత్న పద్ధతులు పంటలు పెట్టేలా తగిన సూచనలను సిబ్బంది ఇవ్వాలని అన్నారు.ప్రకృతి వైపరీత్యాలకు అనుగుణంగా పురుగులు తెగుళ్లను సమర్థంగా ఎదుర్కొనే విధంగా కషాయాలు ద్రావణాలు రైతులకు ముందస్తుగా అందుబాటులో తీసుకురావాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలోమండల సిబ్బంది భాస్కర్ రెడ్డి, నరసింహారెడ్డి ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ జయలక్ష్మి రైతులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు నాణ్యమైన వైద్యం

తంబళ్లపల్లి, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రథసారథులకు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుక్రవారం తంబళ్లపల్లె జూనియర్ కళాశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేసిన మెడికల్ ఆఫీసర్ అనుపమ, డాక్టర్లు, ఎంపీడీవో సురేంద్రనాథ్, ఎంఈఓ లు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడు, ఇతర అధికారులను దుశ్శాలువులతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి కొనసాగించడం పై హర్షం వ్యక్తం చేస్తూ ప్రతి నిరుపేద ఆరోగ్యవంతంగా ఉండటానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.